## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 | సంచిక : 48 | బుధవారం, సెప్టెంబరు 18, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


# సెప్టెంబరు 17ను రాజకీయం చేయడం తగదు



- ప్రజాకాంక్షల మేరకే 'ప్రజా పాలన దినోత్సవం'
- గత పదేళ్లలో సాంస్కృతిక, ఆర్థిక విధ్వంసం
- తెలంగాణ అస్తిత్వం కుటుంబ అస్తిత్వమైంది
- మా ప్రభుత్వం వచ్చాక పునరుజ్జీవానికి నాంది
- హక్కులు సాధించుకునేందుకే ఢిల్లీ పర్యటనలు
- ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే సీఎంను
- ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు: రేవంత్
- పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజా పాలన దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 17 : తెలంగాణ రాష్ట్రం.. నాలుగు కోట్ల మంది ప్రజల పిడికిలి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం ఇందులో ఇమిడి ఉందన్నారు. ఈ ఐక్యతను, తెలంగాణ సమైక్యతను దెబ్బతీసే విధంగా కొందరు వివాదాస్పదం చేసేందుకు ప్రయత్నించడం క్షమించరాని విషయమన్నారు. అయితే బిగించిన పిడికిలి.. కొండలనైనా పిండి చేయగలదని, ఐక్యంగా ఉండే తెలంగాణకు బిగించిన పిడికిలికి ఉన్నంత శక్తి ఉందని చెప్పారు. సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ వేడుకలను మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది. పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబరు 17ను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూడడం అవివేకమన్నారు. గత పాలకులు తెలంగాణ సంస్కృతి అంటే తమ ఇంటి సంస్కృతిగా, తెలంగాణ అస్థిత్వమంటే తమ కుటుంబ అస్థిత్వంగా భావించారని ఆరోపించారు. తెలంగాణ జాతి తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందని భ్రమించారని ధ్వజమెత్తారు. కులమతాలకు అతీతంగా అంతా ఏకమై నిజాంనే మట్టికరిపించిన చరిత్ర తెలంగాణకు ఉందన్న విషయాన్ని విస్మరించారని అన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో సాంస్కృతికంగా, ఆర్థికంగా విధ్వంసానికి గురైన తెలంగాణ పునరుజ్జీవానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని 'ఫ్యూచర్ స్టేట్'గా

(మిగతా 2వ పేజీలో)

# మహా నిమజ్జనం ప్రశాంతం



2లో

- ఈసారి పూర్తిగా నీళ్లలో ఖైరతాబాద్ గణేశుడు
- 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో వారం రోజులుగా పూడిక తీయడంతోనే
- రూ.30.01 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ
- పలుచోట్ల రూ.10 లక్షలు దాటిన వేలం
- నిమజ్జనం తీరుపై పొన్నం ఏరియల్ వ్యూ
- ఎన్‌టీఆర్ మార్గ్‌కు సీఎం.. ఏర్పాట్ల పరిశీలన
- పారిశుద్ధ్య కార్మికులు, క్రేన్ ఆపరేటర్లతో మాట
- నిమజ్జనంపై ప్రభుత్వ వ్యవస్థల పనితీరు భేష్..
- రేవంత్ పర్యవేక్షణ అభినందనీయం: రాజాసింగ్

# ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి.. ప్రకటించిన కేజ్రీవాల్



2లో



2లో

## మైనర్‌గా ఉన్నప్పటి నుంచే.. కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులు

- దీనిపై విచారణ జరుపుతున్నాం.. కొన్ని ఆధారాలు దొరికాయి
- 90 రోజుల్లో నివేదిక: టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్

# ఆ జీవోని ఆయన ముఖాన కట్టి రాష్ట్రమంతా తిప్పుతా: సీఎం చంద్రబాబు



ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ మీడియా సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న వైసీపీ అధ్యక్షుడు జగన్ చేసిన ట్వీట్ పై ఓ మీడియా ప్రతినిధి చంద్రబాబును ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలు ఆగిపోతున్నాయని, సీట్ల సంఖ్య తగ్గిపోతోందని జగన్ ఆరోపిస్తున్నారు... దీనికి మీరేమంటారు? అని ఆ రిపోర్టర్ చంద్రబాబును అడిగారు. అందుకు చంద్రబాబు స్పందిస్తూ... "ఆయనొక జీవో ఇచ్చాడు. ఆ జీవోను ఆయన ముఖానికి కట్టి రాష్ట్రమంతా తిప్పుతా. సూటిగా అడుతున్నా... ఏం అమలు చేశాడో ఆయనను చెప్పమనండి. ఆయన ఏ జీవో ఇచ్చాడో, ఆ జీవోను మీడియా ప్రతినిధులు కూడా చదివి తెలుసుకోవాలి. ఇలాంటి నేరస్తులకు నేను చెప్పేది ఏంటంటే... బాబాయ్ ని చంపి నారాసుర రక్తచరిత్ర అని పెట్టేసి తప్పించుకోవాలని ప్రయత్నిస్తే అనునిత్యం జరగవు అవన్నీ. తప్పుడు పనులన్నీ చేసి వేరేవాళ్లపై తోసేయాలని చూస్తే అవి జరగవు. ఆ రోజులు

(మిగతా 2వ పేజీలో)

- రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై నిన్న జగన్ ట్వీట్
- ఇవాళ చంద్రబాబును వివరణ కోరిన ఓ మీడియా ప్రతినిధి
- పిచ్చిపిచ్చిగా మాట్లాడొద్దంటూ చంద్రబాబు వార్నింగ్
- వీళ్లు చెల్లని కాసులు అంటూ విమర్శలు



2లో

## ఆ ముగ్గురు ఐపీఎస్‌ల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించం: అనిత

- ఆధారాలతోనే ముగ్గురు ఐపీఎస్ లను సస్పెండ్ చేశామన్న అనిత
- వారి వెనుక సూత్రధారులున్నా, సలహాదారులున్నా వదలబోమని హెచ్చరిక
- బోట్ లో బ్యారేజీని గుద్దించిన వాళ్లు టెర్రరిస్టులకన్నా డేంజరస్ అని వ్యాఖ్య

# సెప్టెంబరు 17ను రాజకీయం చేయడం తగదు

నిలబెట్టబోతున్నామన్నారు. ఇటీవల ప్రకృతి ప్రకోపానికి గురైన కేరళ లాంటి పరిస్థితి తెలంగాణకు రాకుండా పర్యావరణ పునరుజ్జీవం కల్పించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

### అమరుల త్యాగాలను పలుచన చేయొద్దు..

"తెలంగాణ బానిస సంకెళ్లను తెంచిన చరిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబరు 17న ఇదే హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. ఆనాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నా. సెప్టెంబరు 17 తెలంగాణ ప్రస్థానంలో కీలకమైన రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటివరకు భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం. స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలుచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించింది. అందుకే.. ఈ శుభదినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ ప్రజా పాలన దినోత్సవంగా నామకరణం చేశాం. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. మనం జాగ్రత్తగా గమనిస్తే.. తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఇది నాలుగు కోట్ల ప్రజల పిడికిలి.. పోరాటానికి సంకేతం. ఇది ఎప్పటికీ అలాగే ఉండాలి. పెత్తందార్లపై, నియంతలపై ఎప్పటికీ పోరాట సంకేతంగా ఉండాలి. గడచిన పదేళ్లలో తెలంగాణ నియంత పాలనలో మగ్గిపోయింది. ఆ బానిస సంకెళ్లను తెంచడానికి సెప్టెంబరు 17 మాకు స్ఫూర్తి.

### కుటుంబ అస్తిత్వంగా భావించారు

ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలి. ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలి. మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. పదేళ్లలో విధ్వంసమైన తెలంగాణను సాంస్కృతికంగా, ఆర్థికంగా పునరుజ్జీవం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాం. గత పాలకులు తెలంగాణను కుటుంబ అస్తిత్వంగా భావించారు. మేం అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం. అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు. 7 లక్షల కోట్ల అప్పు.. ప్రతి నెలా 6500 కోట్ల మేర అసలు, వడ్డీ కలిపి బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో మేం బాధ్యతలు స్వీకరించాం. అప్పుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. కేంద్రం నుంచి మనకు హక్కుగా రావాల్సిన ప్రతి పైసాతెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయంలో భేషజాలకు పోకుండా నేనే స్వయంగా పలుసార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధానితో సహా కేంద్ర మంత్రులందరికీ వినతి పత్రాలు ఇస్తున్నాం.

### ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు

నా ఢిల్లీ పర్యటనల మీద కొందరు విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేను ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు.. పని చేసే ముఖ్యమంత్రిని. నా స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీకి వెళ్లడం లేదు. ఢిల్లీ ఏ పాకిస్థాన్ లోనో, బంగ్లాదేశ్‌లోనో లేదు. అది మన దేశ రాజధాని. ఇది ఫెడరల్ వ్యవస్థ. రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అనేక అంశాలుంటాయి. రాష్ట్రం నుంచి మనం పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు కడుతున్నాం. అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మన హక్కు. ఆ హక్కుల సాధన కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళతా. ఇటీవల 16వ ఆర్థిక సంఘం ముందు కూడా గట్టిగా మన వాదనలు వినిపించాం. మన రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై 'ఫ్యూచర్ స్టేట్' గా ప్రచారం చేస్తున్నాం. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నం. ఇటీవల బేగరి కంచె వద్ద



ఫోర్త్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. మూసీ సుందరీకరణ హైదరాబాద్ రూపురేఖలను మార్చేస్తుందనడంలో సందేహం లేదు.

### కేరళ లాంటి పరిస్థితి రాకూడదు

తెలంగాణ క్లీన్ స్టేట్‌గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. ఆర్థిక, సాంస్కృతిక పునరుజ్జీవంతోపాటు పర్యావరణ పునరుజ్జీవం కూడా జరగాలి. అందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు లేక్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్.. ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ల పాలకుల పాపమే. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం. ఇటీవల కేరళలో ప్రకృతి విలయతాండవం మనం చూశాం. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదు. హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు.. స్వార్థం లేదు. అదొక పవిత్ర కార్యం.. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. కొందరు భూ మాఫియాగాళ్లు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్తుకు హైడ్రా గ్యారెంటీ ఇస్తుంది. సంక్షేమం విషయంలో కాంగ్రెసకు ట్రాక్ రికార్డు ఉంది. మా రికార్డును మేమే తిరగరాస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఏకకాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. 87 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లబ్ధి పొందారు. రూ.500కే వంట గ్యాస్ ఇచ్చి 43 లక్షల కుటుంబాలకు మేలు చేశాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగం ఉన్న ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం.

### ఈ ఏడాదిలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించబోతున్నాం. నేతన్నల కోసం ఇటీవల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీని ప్రారంభించుకున్నాం. తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాదిరాయి వేశాం. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. 11,062 పోస్టులతో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నిర్వహించాం. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నాం. గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. సెప్టెంబరు 17 ఇకపై ప్రజా పాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే... మా కార్యాచరణ" అని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు ఉదయం నాంపల్లిలోని అమరవీరుల స్తూపానికి సీఎం నివాళులర్పించారు.

# ఆ ముగ్గురు ఐపీఎస్‌ల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించం: అనిత

**ఆధారాలతోనే ముగ్గురు ఐపీఎస్ లను సస్పెండ్ చేశామన్న అనిత**

**వారి వెనుక సూత్రధారులున్నా, సలహాదారులున్నా వదలబోమని హెచ్చరిక**

**బోట్ లో బ్యారేజీని గుద్దించిన వాళ్లు టెర్రరిస్టులకన్నా డేంజరస్ అని వ్యాఖ్య**



ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోందని ఏపీ హోంమంత్రి అనిత చెప్పారు. సస్పెండ్ అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారుల కారణంగా ఎంతో మంది బలయ్యారని... విచారణలో వెలుగు చూసిన ఆధారాలతోనే వారిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు ఐపీఎస్ ల వెనుక ఎంత పెద్దవారు ఉన్నా ఉపేక్షించబోమని చెప్పారు. సూత్రధారులున్నా, సలహాదారులు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రకాశం బ్యారేజ్ ను భారీ బోట్లు ఢీకొనడంపై అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్కో బోట్ బరువు 40 టన్నులు ఉంటుందని తొలుత అనుకున్నామని... కానీ, 80 టన్నుల బరువు ఉన్నాయని చెప్పారు. ఆ బోట్లు వైసీపీ నేతల అనుచరులవేనని అన్నారు. 3 భారీ బోట్లను ఇనుప తాళ్లతో కట్టేశారని చెప్పారు. బోట్లు వాటంతట అవే కొట్టుకురావా అని కొందరు అంటున్నారని... అట్లా ఎలా వస్తాయని అనిత ప్రశ్నించారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారు టెర్రరిస్టుల కంటే డేంజరస్ అని చెప్పారు. బోట్లు ఢీకొనడంతో కేవలం కౌంటర్ వెయిట్ మాత్రమే విరిగిపోయిందని... బోట్లు పిల్లర్లను తగిలి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేదని అన్నారు. వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

# మైనర్‌గా ఉన్నప్పటి నుంచే కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులు

**దీనిపై విచారణ జరుపుతున్నాం.. కొన్ని ఆధారాలు దొరికాయి**

**90 రోజుల్లో నివేదిక: టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్**

నృత్య దర్శకుడు జానీ తనపై చేసిన లైంగిక వేధింపుల గురించి బాధితురాలు చేసిన ఫిర్యాదుపై నార్సింగ్ పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి విచారణ చేపెట్టారు. అలాగే టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ మంగళవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఈ ఫ్యానెల్ ఛైర్‌పర్సన్, నటి ఝాన్సీ, తమ్మారెడ్డి భరద్వాజ దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఝాన్సీ మాట్లాడుతూ 'ఇద్దరు ప్రముఖ కొరియోగ్రాఫర్స్ మధ్య ఉన్న మేటర్ ఇది. చిత్ర పరిశ్రమ అనేది అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్. మహిళల రక్షణ కోసం ఇక్కడ సరైన గైడ్‌లైన్స్ లేవు. డిఫరెంట్ వింగ్స్‌లో పరిశ్రమ పని చేస్తుంది కాబట్టి ఏ రకమైన గైడ్ లైన్స్ ఉండాలనేది ప్రభుత్వంతోచర్చించాలి. అయితే తెలుగు చిత్ర పరిశ్రమలో లైంగిక వేదింపులు లేవు అని మేం చెప్పడం లేదు.ఇతర భాషల పరిశ్రమలో ఉన్న సమస్యలు, సెక్సువల్ హరాసమెంట్ ఇక్కడ కూడా ఉంది, ఇద్దరు కొరియోగ్రాఫర్ల మధ్య జరిగిన వ్యవహారం ఇది. వాళ్ల పేర్లు బయట పెట్టదలచుకోలేదు ఒక హయ్యర్ పొజిషన్‌లో ఉన్న వ్యక్తి మీద ఆరోపణ వచ్చింది. బాధితురాలు మైనర్‌గా ఉన్న దగ్గర నుంచి పని చేస్తోంది. ఆమె మొదట మీడియా ఛానల్స్‌ను ఎప్రోచ్ అయింది. ఇది మీడియాలో వస్తే చాలా పెద్ద ఇష్యూ అవుతుంది కనుక నువ్వు ఛాంబర్‌కు వెళ్లమని మీడియా వారు భరద్వాజ దగ్గరకి, సుప్రియ దగ్గరకు వెళ్లమని సలహా ఇచ్చారు. పరిశ్రమలో నాకు వర్క్ కావాలి అని ఆమె ఛాంబర్ ముందు వచ్చింది. పని ఇస్తామని చెప్పి వేధిస్తున్నారని వచ్చింది. ఫెడరేషన్ ద్వారా ఛాంబర్ ఆమెకి కార్డు ఇప్పించింది. అయితే కార్డు ఇవ్వడం వెనుక సెక్సువల్ హరాసమెంట్ ఉందనే విషయం ఆమెతో మాట్లాడిన



తర్వాత మాకు అర్థమైంది. అయితే సెక్సువల్ హరాస్‌మెంట్ అనేది వర్క్ ప్లేస్‌లో కాదని తెలిసింది. ఆమె కంప్లయింట్ రికార్డ్ చేశాం. ఆ కొరియాగ్రాఫర్ స్టేట్‌మెంట్ కూడా రికార్డ్ చేశాం. లీగల్‌గా, మెడికల్‌గా పోలీసుల సాయం తీసుకోవడానికి భూమిక అనే ఎన్జీఓ సపోర్ట్‌గా నిలిచింది. వర్క్ పేరుతో ఆ మైనర్ యువతి మీద వేధింపులు జరిగాయి. దీని మీద ఎంక్వయిరీ జరుగుతోంది. ఆదారాలు కొన్ని దొరికాయి. గైడ్‌లైన్స్ ప్రకారం మాకు 90 రోజుల గడువు ఉంది. దానిలోపే పని పూర్తి చేసి రిపోర్ట్ ఇస్తాం. వర్క్ ప్లేస్‌లో మహిళలకు భద్రత కల్పించాలనీ, ఇది సురక్షిత ప్రదేశమని నిరూపించాలని మా తపన.' అని చెప్పారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'ఇలాంటి కేసుల కోసమే 2013లో 'ఆసరా' ఏర్పాటు చేశాం. 2018లో ఈ ప్యానెల్ పెట్టాం. పరిశ్రమలో మహిళలు సేఫ్‌గా ఉంటారని చెప్పడానికే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం' అన్నారు.



## మహా నిమజ్జనం ప్రశాంతం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 17 : 'గణేశ్ మహరాజ్ కీ జై'.. 'గణపతి బొప్పా మోరియా.. అగ్లే బరస్ తూ జల్దీ ఆ' అంటూ మేళతాళాలు, నృత్యాల మధ్య ఉప్పొంగిన భక్తిభావంతో కూడిన నినాదాలతో పెద్ద సంఖ్య లో భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు. మంగళవారం హైదరాబాద్‌లో మహా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, ఐడీఎల్ చెరువు సహా 73 చోట్ల నిమజ్జనం కోసం క్రేన్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిభిరాలు అందుబాటులో ఉంచారు. గ్రేటర్ పరిధిలో 35 వేల మందితో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వర్షం లేకపోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయత్రలో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్, ఎన్‌టీఆర్ మార్గ్ పరిసరాలు జనంతో కిక్కిరిసిపోయాయి. మహా నిమజ్జనంలో ప్రధాన ఆకర్షణ ఖైరతాబాద్ గణేషుడిదే! 70 అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి మధ్యాహ్నం 1:40 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో గంగమ్మ ఒడికి చేరాడు. ఉదయం 6:32 గంటలకు మొదలైన శోభాయాత్రలో వేలమంది భక్తులు పాల్గొన్నారు. 350 టన్నుల బాహుబలి క్రేన్‌తో 13 నిమిషాల్లోనే నిమజ్జన ప్రక్రియ పూర్తి చేశారు. మునుపైతే.. నిమజ్జనం చేశాక కూడా ఖైరతాబాద్ గణేషుడు నీళ్ల మీదే కనిపించేవాడు. అయితే వారం రోజులుగా 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో ప్రత్యేకంగా పూడిక తీయడంతో మహా గణపయ్య సంపూర్ణంగా గంగ ఒడికి చేరాడు! బాలాపూర్ గణపతి శోభాయాత్ర ఉదయం 11:20కి ప్రారంభమైంది.




## ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి.. ప్రకటించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా మంత్రి అతిషి మర్లేనాను ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. మంగళవారం ఉదయం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ప్రస్తుత సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆమె పేరును ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో.. కేజ్రీవాల్ సాయంత్రంలోపు తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసేందుకు అరవింద్ కేజ్రీవాల్ నేడు అపాయింట్‌మెంట్ కోరారు. సాయంత్రం 4 గంటలకు ఎల్జీతో భేటీ కానున్నారు. గవర్నర్‌ను కలిసి రాజీనామాను సమర్పించనున్నారు. అయితే ఎల్జీ ఎంతవేగంగా కేజ్రీవాల్ రాజీనామాపై నిర్ణయం తీసుకుంటే.. అతిషి సీఎంగా ఎప్పుడు ప్రమాణం చేస్తారనేదానిపై స్పష్టత వస్తుంది. ఇక.. ఆప్ నుంచి కొత్త ముఖ్యమంత్రి రేసులో కేజ్రీవాల్ సతీమణి సునీత సహా పలువురి పేర్లు వినిపించాయి. చివరకు అతిషి మర్లెనకు అవకాశం దక్కింది. లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లాక.. పాలన కుంటుపడకుండా అతిషీనే చూసుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటారని ఆమెకు పేరుంది. ప్రస్తుతం ఆమె విద్యాశాఖతో పాటు పలు మంత్రిత్వ శాఖలు చూసుకుంటున్నారు. కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో.. తిహార్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే. అయితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ మళ్లీ విజయం సాధించిన తర్వాతే సీఎం పదవిని చేపడతానని కేజ్రీవాల్ ప్రకటించారు. 'ప్రజలు తమ తీర్పును ప్రకటించే వరకు తాను సీఎం కుర్చీలో కూర్చోనని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీకి అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ముందస్తుగా ఈ నవంబర్ లోనే ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ కోరుతున్నారు. నవంబర్ నెలలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలతో పాటు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ ఇప్పటికే డిమాండ్ చేశారు. దీంతో ఆయన ప్రభుత్వాన్ని రద్దు చేసేందుకే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్న వాదన వినిపిస్తోంది.



## ఆ జీవోని ఆయన ముఖాన కట్టి రాష్ట్రమంతా తిప్పుతా: సీఎం చంద్రబాబు

అయిపోయాయి. పిచ్చి పిచ్చిగా చేస్తే ఆ జీవోను చెవికి కట్టి చూపిస్తాను... ఊరంతా తిప్పుతా. ఏదో నోటికొచ్చినట్టు మాట్లాడితే సరిపోతుందా? నిన్న ఏం చేశారో మర్చిపోయి, దానిపై వాళ్లే ఇవాళ విమర్శించే పరిస్థితికి వచ్చారు. ఆ జీవో ఒకసారి మీరే చదవండి... నేను చెప్పను. చెబితే రహస్యం అందరికీ తెలిసిపోతుంది. ప్రైవేటు మెడికల్ కాలేజీల విషయంలో ఆయన ఏమని జీవో ఇచ్చాడో మీరే చదవాలి. వీళ్లు మాట్లాడే మాటలకు నేను ఇరిటేట్ కావాల్సిన పనిలేదు. ఇరిటేట్ అవ్వడం వల్ల వచ్చేదేమీ లేదు. వీళ్లు చెల్లని కాసులు! వీళ్లు ఇలాంటివే చేస్తారు. ప్రజల కోసం కొంతమంది పనిచేస్తుంటే, ప్రజలకు ద్రోహం చేసేందుకు మరికొంతమంది పనిచేస్తుంటారు. ఈ కలియుగంలోనే కాదు, ఇలాంటి వాళ్లు త్రేతాయుగం నుంచి ఉన్నారు. ద్వాపరయుగంలోనూ ఇలాంటి వాళ్లను చూశాం. అప్పట్లో రాజులు యజ్ఞాలు చేసేవాళు ... రాక్షసులు వచ్చి చెడగొట్టే వాళ్లు. ఇదొక నిరంతర ప్రక్రియ. మేం కూడా పోరాడుతూనే ఉంటాం" అని చంద్రబాబు వివరించారు.





## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం మరియు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుకలు

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 17 కరీంనగర్ ప్రతినిధి

హుజూరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో 17-09-2024 రోజున తెలంగాణ విమోచన దినోత్సవ%శీ% పురస్కరించుకొని డిసియంయస్ కాంప్లెక్స్ నందు భారత మాతకు పూల దండ సమర్పించి జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించటం జరిగింది.. అలాగే భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా హుజురాబాద్ సబ్ జైలు నందు అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం జరిగింది, తదనంతరం హుజురాబాద్ పట్టణంలోని బూత్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించటం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేసరి శేషయ్య గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, మంచికట్ల సదానందం,సుధాకర్ రావు గారు, కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ఉపాధ్యాక్షులు రావుల వేణు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తిప్పబత్తిని రాజు, నరాల రాజ శేఖర్, వైస్ ప్రెసిడెంట్ పోతుల సంజీవ్, దళిత మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య, బూత్ అధ్యక్షులు తాళ్లపెల్లి దేవేంద్ర, సమ్మయ్య , కొండల్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## జెండా ఆవిష్కరణ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా సెప్టెంబర్ 17

చిన్న శంకరంపేట్ మండలం గజగట్లపల్లి గ్రామపంచాయతీకార్యాలయం ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రజాపాలన కార్యక్రమములో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి సంతోష్ గారిచే జరిగింది, తదనంతరము స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గాలయ్య గారూ, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ దేవలత గారు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు స్వప్న,ఆశ వర్కర్ రాజమని, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ అవుసుల మీనా రవీందర్ గారు, మాజీ యస్ యం సి చైర్మన్ బండారి సంతోష్,మాజీ పాలక వర్గ సభ్యులు , యువకులు, మధు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం



జన సముద్రం న్యూస్ భీమారం: భీమారం మండల వ్యాప్తంగా మంగళవారం రోజున సెప్టెంబర్ 17 ను ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సదానందం భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీ ఓ సతీష్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జెండా ఆవిష్కరణ చేశారు



## తెలంగాణ తల్లి కి పాలాభిషేకం చేసిన పెద్ద పాపయ్య పల్లె టీఆర్ఎస్ నాయకులు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 కరీంనగర్ ప్రతినిధి సతీష్ పల్లె రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హుజురాబాద్ గౌరవ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారము మంగళవారం రోజు పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకము చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలపడం జరిగింది . ఇట్టి కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి సదయ్య, యూత్ అధ్యక్షులు కత్తుల రాజు, మాజీ సర్పంచ్ పోరెడ్డి దయాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వైద్యుల ముకుంద రెడ్డి ,యూత్ నాయకులు తునికి నరేష్, భాషవేన శ్రవణ్, చందగల్ల రాజు, గిన్నారపు ప్రవీణ్, పోసు శ్రీనివాస్ , అబిబ్ పాల్గొన్నారు

# ప్రజా పాలన దినోత్సవం లో పాల్గొన్న వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ జనసముద్రం ప్రతినిధి సెప్టెంబర్ 17:హైదరాబాదులోని గాంధీభవన్లో మంగళవారం ఉదయం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన ఉంచేందుకు



అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా అవిశ్రాంతంగా పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

# తెలంగాణ గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవం.

## కోతులనడుమ గ్రామ ప్రజా పాలన వేడుకలలో ఎర్రోళ్ల చైతన్య.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ (సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్17:తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో, యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ ప్రజా పాలన పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు.సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ స్ఫూర్తితో నిరంతరం ప్రజా శ్రేయసే లక్ష్యంగా నెరవేరుస్తున్నారు.ఈ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం సెప్టెంబరు17ప్రాముఖ్యతను వివరించారు.విలీనం,విమోచనం,విముక్తి,



విద్రోహం,ఇలాంటి ఆలోచనలతో సంబంధం లేకుండా ప్రజలకు ప్రజాస్వామ్య స్ఫూర్తితో మెరుగైన పాలన అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం నిర్వహిస్తున్నది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ స్పెషల్ ఆఫీసర్ సారంగపాణి,గ్రామ కార్యదర్శి లావణ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి మొగిలి, బోయినపల్లి బాబురావు, మంద మల్లికార్జున్,పల్లె బోయిన రాజు,ఎర్రోళ్ల రాజేష్,యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో పేరియర్ ఇ వి రామస్వామి గారి146వ జయంతోత్సవం

జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17:పేరియర్ ఇ వి రామస్వామి 146వ జయంతోత్సవం విజ్ఞాన వికాస కేంద్రము లో జరిగింది.ఈ కార్యక్రమంలో రొంటాల బుచ్చయ్య అధ్యక్షత వహించగాసంధ్యేల వెంకన్న మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్, ముఖ్య అతిథిగా హాజరై పెరియార్ ఇ వీ రామస్వామికి పూలమాల వేసి ప్రారంభం చేసి పెరియర్ ఇ వి రామస్వామి గారి గురించి మాట్లాడడం జరిగింది. పెరియర్ ఒక ఆలోచన ఆయన వివేకానికి విచక్షణకు మానవరూపం ఆయన ఆలోచించని విషయం ఏదీ లేదు. అది ఏ రంగమైన దానిపై ఆయన వాక్యానించాడు. ఆయన పరిష్కరించని చిక్కు ప్రశ్నలే లేవు ఆయన ఆలోచనలు విశ్వదాప్యం అందుకే తమిళ కవి భారతి దర్శన్ కెరియర్ వర్ణిస్తూ ఆయన ఆలోచనలు ప్రపంచం అంతట ఆరాధించారు. అయితే కొంతమంది అరాచకులు భారతదేశంలో ఒక కులానికి చెందినవారు ఆయన చిన్న వృత్తంలో చిత్రీకరించాలని చూశారు ఎందుకంటే, ఆయన వారి మోసపూరిత కార్యాల్ని బయల్పరిచాడు. వారు ఆయనను ఆయన యొక్క నాస్తికుడు దేవుడిని నిరాకరించాడు గ్రామాలకు వ్యతిరేకి అని ఆ విషయాన్ని మాత్రమే ప్రచారం చేశారు. పేరియర్ చేసిన ఆలోచనలు పూర్తిగా అర్థం చేసుకున్నవారు చాలా కొద్దిమందే. పెరియరును పూర్తిగా తెలుసుకోవడం కోసం పదివేల పేజీలు చదవడం అందరికీ వీలు కాదు ఈ రోజుల్లో ఎవరికి వివరించైనా ప్రజలు తెలుసుకో తలుచుకుంటే తక్కువ సమయంలో తెలుసుకోవాలని అనుకుంటారు. తమిళనాడు రాష్ట్రంలో పుట్టడం ఆ రాష్ట్రానికి ఎంతో విలువైన రాష్ట్రంగా పేరు తెచ్చింది. ఆసియా ఖండంలో బుద్ధుడు తొలి సాంఘిక సంస్కర్త అయిన కులక్షతను దేవుని సంతృప్తి పరచడానికి ఇచ్చే జంతుబలులను వ్యతిరేకించారు ఆయన ఎప్పుడూ దేవుడికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడలేదు అయితే ఆయన మూఢనమ్మకాలను గుడ్డిగా ఆచారాలను పాటించడానికి వ్యతిరేకించాడు. వివేక్షితమైన వ్యతిరేకంగా మాట్లాడినందున అందరితో అన్ని భారతదేశంలో ప్రచారం గావించిన శంకర చార్య బుద్ధిజ్యాన్ని నిరసించారు.ప్రజలను గుడ్డిగా దేవుడు నమ్మేటట్టు చేశారు వారిరువురు కలిసి వీరాభిమాని,దేవుడు సృష్టించారు ప్రజలు అమాయకంగా నమ్మే విధంగా చేశారు.వాళ్ళు ఇరువురు కలిసి వేలాది మంది దేవుళ్లను సృష్టించారు. ప్రజలు అమాయకంగా ఈ మత వాక్యలకులు రాసిన పురాణాలను అందులోని కథలను నమ్ముతూ వారి స్వార్థాన్ని శాశ్వతంగా బలవుతున్నారు.రాజులు ఈ మత ఆరాధకులను మళ్లీ ప్రజల సొమ్ముతో ఎన్నో వారి దేవాలయాలు కట్టించారు ఒక రాజు కూడా ప్రజలను విజయవంతం చేయడం కోసం బడులు కట్టిన దాకాలు లేవు పెరియారు కు చిన్నతనం నుంచి ఎవరు ఏం చేసినా అదేమిటో



ఎందుకో తెలుసుకోవాలని తత్వం ప్రశ్నించే గుణం ఉండేది ఆయన కుల వివక్షను, స్త్రీలను అమానుషంగా చూడడాన్ని సహించేవాడు కాదు. ఆయనకు స్త్రీలను వెధవలుగా మార్చడం చాలా కోపం తెప్పించేది ఆయన దేవుళ్ళ కోసం తీర్థయాత్రలు తినడానికి ప్రజలు రచించే సమయం సొమ్ము వృధా అని చెప్పేవాడు. తెలియదు గారు ఆత్మగౌర సంస్థ ప్రారంభం చేశారు.కులాల సృష్టికి కారణం కనుక్కున్నాడు,తమిళ భాషను ఆయన సంస్కరించారు.ఆయన కమ్యూనిజమును ఇష్టపడ్డారు. పేరీయార్ ప్రసంగంలో తిరుగులేని ఉదాహరణలు ఇచ్చేవాడు ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆయన మానసికంగా భౌతికంగా దృఢంగ ఉన్నాడు.చాలా మంది వివిధ సంఘాల నాయకులు వారి ప్రసంగంలో క్లుప్తంగా చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుభోగం రమేష్ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ మానవ వికాస వేదిక,కలకోటి వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరీంనగర్ మానవ వికాస వేదిక ,మాద్గుల ఓదెలు అల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్,వేల్పుల మల్లేష్ బిఎస్పి, కొంకటి స్వామి మాజీ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ మానవ వికాస వేదిక, సాదుల రవీందర్ బాబు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ మానవ వికాస వేదిక ,చల్లూరి రాజు సోషల్ వర్కర్,ఇల్లందుల రమేష్ బీఎస్పీ,రఫి అడ్వాకెట్, కొలిపాక సారయ్య బిసి నాయకులు,దేవునూరి రవీందర్ యం ఆర్ పి ఎస్ నాయకులు, మీడిదొడ్డి రాజు మానవ వికాస వేదిక హుజురాబాద్,నిరంజన్ మానవ వికాస వేదిక తదితరులు పాల్గొన్నారు



## జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మూడవత్ రాజేందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ జంపల్లిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మూడవత్ రాజేందర్ నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ యొక్క స్ఫూర్తిదాయకమైనటువంటి సందేశం దేశ పారిశుద్ధ్య పచ్చదనంగా ఉంచాలని సంవత్సరానికి వంద రోజులు అనగా రోజుకు రెండు గంటల చొప్పున స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి పౌరుడు పాటించాలని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఇ%శీ%దుకుగాను ప్రతి పౌరుడు రోజుకు రెండు గంటల చొప్పున స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయాలని అన్నారు.గ్రామ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేశారు.కావున భవిష్యత్తులో భారతదేశం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి పౌరుడు కూడా పచ్చదనం పరిశుభ్రతను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జంపల్లి గ్రామ సెక్రెటరీ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ లో చెత్త పట్టించుకోని అధికారులు.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:17)





124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద చెత్త పేరుకుపోయిన విషయాన్ని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సమస్యను పరిశీలించి జి.ఎచ్.ఎం.సి ఉన్నతాధికారులతో మాట్లాడి



చెత్తను శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భగా కార్పొరేటర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఆవరణంలో చెత్త పేరుకుపోయి దుర్గంధం రావడంతో కాలనీ ప్రజలు మరియు వాహనదారులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు క్లీన్ చేయడంతో సమస్య తొలగిపాయిందని అన్నారు. సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించిన కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ శ్రీ అపూర్వ చౌహాన్ కి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియచేసారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకున్న కూకట్ పల్లి పోలీస్.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (సెప్టెంబర్:17)మంగళవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం పాటించిన కూకట్ పల్లి పోలీసులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసారంగా మంగళవారం రోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా పాటిస్తూ జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐ మరియు ఎస్ఐ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్ లో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ – 17శ్రీమాతా గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం పాటి మీద తొర్రూరు పట్టణంలో శ్రీమహా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఎంతో కన్నుల పండుగ గా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ శాశ్వత అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి విశ్వకర్మ పతాకావిష్కరణ చేసినారు అనంతరం జ్యోతి ప్రజ్వలన గణాధిపతి పూజ పుణ్యాహవచనము రిత్విక్వరణము దీక్షాధారణ బ్రహ్మకలశస్థాపన గాయత్రీ విశ్వకర్మ పంచ బ్రహ్మ నవగ్రహ వాస్తు మండపారాధనలు మను మయ త్వష్ట శిల్పి విశ్వజ్ఞ బ్రహ్మ లకు నమస్కృతులు ఉపచారాలు అగ్ని ప్రతిష్ట విశ్వకర్మ యజ్ఞము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మూల మంత్ర హవనము పంచ బ్రహ్మ హవనములు పూర్ణాహుతి మహా నివేదన తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలతో విశ్వకర్మ యజ్ఞము నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆధ్వర్యులు లలితాంబిక వేద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వేదాగమ వాస్తు జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు వారి శిష్య బృందము ఆలయ అర్చకులు మరియు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామగిరి విక్రమ్ శర్మ బ్రహ్మశ్రీ రాగి భాస్కరాచార్యులు సమక్షంలో కార్యక్రమాలు జరిగినాయి ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ శాశ్వత అనేది కమిటీ అధ్యక్షులు కల్లూరు నాగేంద్ర చారి కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణ చారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖరచారి అధ్యక్షులు బోగోజు సదానంద చారి వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసచారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు ఆలయ ఉత్సవ మహిళాకమిటీ అధ్యక్షురాలు ఇటికెలవిజయలక్ష్మి కార్యదర్శి సిరికొండ సరస్వతి కోశాధికారి కల్లూరి కళావతి మరియు మహిళా సభ్యులు మరియు ఆలయ శాశ్వత నిధి దాతలు ఎదులాపురం సోమేంద్ర చారి రుద్రోజు జగన్నాథ చారి చిట్టిమల్ల కృష్ణయ్య కల్లూరి శ్రీనివాసాచారి కాసోజు శ్రీనివాసచారి కల్లూరి రాధాకృష్ణ తాటిపాముల ఉపేంద్ర చారి రుద్రోజు విజయభాస్కర్ పట్టణ అధ్యక్షులుకల్లూరి కుశాల్ వివా హ మహెబూబాద్ కార్యదర్శి చిన్నోజు విజయ్ కుమార్ పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తంగళ్ళపల్లి సోమ సత్తయ్య చారి తొర్రూరు మండలఅధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు సల్వోజు దేవేంద్ర చారి జయశంకర్ కమిటీ అధ్యక్షులు దేవరకొండ కృష్ణ ప్రసాద్ సిరికొండ విక్రమ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి నగేష్ గజ్జల ఉపేంద్ర చారి మారోజు బిక్షపతి వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ సభ్యులు మరియు అన్నప్రసాద వితరణ దాతల సహకారంతో నిర్వహించడం జరిగింది

## అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న యాస్మిన్ షేక్ ను అదుపులో తీసుకున్న ఎక్సైజ్ అధికారులు



జనసముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి జిల్లా కేంద్రంలోని

జిల్లా ప్రోహిబిషన్ %ఎ% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు గారి ఆదేశాల మేరకు డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం సోమవారం రోజున ముందస్తు సమాచారం మేరకు భువనగిరి పట్టణం లోని జంఖాన్ గూడ లో ఇంటి.నెం. 2-5-73 గల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించగా అట్టి ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న ఖోస్లాపార, సబ్దాల్పూర్ గ్రామం, మాల్దా జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రమునకు చెందిన జహీర్ షేక్, తండ్రి: యాష్మిన్ షేక్ ను అదుపులోకి తీసుకుని అతని నుండి సుమారుగా (100) గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ ఎస్సై కి అప్పగించగా అతని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండు కి పంపించడం జరిగింది. ఈ సోదాలలో డిటిఫ్ ప్రోహిబిషన్ %ఎ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిదధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను మత్తు పదార్థాలను సేవించడం నేరం అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుకోవడం జరుగుతుంది అని జిల్లా ప్రోహిబిషన్ %ఎ% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

జన సముద్రం న్యూస్ భీమారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ను ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించి నందున భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలకాటి తిరుపతి బానోత్ అమర్ సింగ్ వేల్పుల శ్రీనివాస్ బండం శ్రీనివాస్ రెడ్డి కోట రమేష్ తగరం మొండి రవి అజయ్ పాల్గొన్నారు



## వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 146వ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 17) హుజురాబాద్. పెరియార్ ఇవి రామస్వామి 146వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో సాదుల రవీందర్ అధ్యక్షతన పెరియార్ ఇవి రామస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సమావేశంలో పెరియార్ ఇవి రామస్వామి నాయకర్ సంఘ సంస్కర్తగా హేతువాది మూఢనమ్మకాలపై పోరాటం నాస్తిక వాది రాజకీయంలో పెను మార్పులు తెచ్చిన నాయకుడు అన్నారు.కుల నిర్మూలనకు కృషిచేసి,వితంతు వివాహాలను ప్రోత్సహించి నాడన్నారు. ఆలయ ప్రవేశాలు చేయించి బ్రాహ్మణిజంపై పోరాటం చేయడమేకాక తమిళ నాడులో బీసీ నాయకత్వాన్ని తెచ్చిన గొప్ప నాయకుడు పెరియార్ అని కొనియాడారు. అంబేద్కర్ సమకాలికుడు జన్మదినాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం,పల్కల ఈశ్వర్ రెడ్డి,పాక సతీష్,ఇల్లందుల సమ్మయ్య,మాజీ ఎంపీపీ పోడిశెట్టి వెంకటరాజం,గొర్రె చిరంజీవి,బండ కిషన్,వేల్పుల ప్రభాకర్,కుడికాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ భీమారం: విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా విశ్వకర్మ భగవానునికి అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే విశ్వకర్మ జెండా ఆవిష్కరించి మానవుని జీవితంలో ప్రతి పనిలో విశ్వకర్మ పని ఎంతో ప్రాముఖ్యతతో కూడుకొని ఉన్నదని వారు తెలిపారు సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గర్రెపల్లి సత్యనారాయణ పూసాల రుద్ర శర్మ పూసాల రాజు మురళి నాంపల్లి రమేష్ మల్లికార్జున్ మనోహర్ పాల్గొన్నారు



## గుంతల మయంగా రోడ్డు పట్టించుకోని అధికారులు

జన సముద్రం న్యూస్ భీమారం: భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ నుండి కొత్త గుడిసెలు వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా తయారయింది వర్షాకాలంలో ఆ దారి గుండా ప్రయాణించే వాహనాలు జారి కింద పడడం జరుగుతుంది అలాగే పిల్లలు వృద్దులు ఆ దారి గుండా నడవడానికి భయపడుతున్నారు అందుచేత స్థానికులు వారి సొంత ఖర్చులతో మొరం తెప్పించి గుంతలను పూడ్చి వేయిస్తున్నారు సుమారుగా 8 నెలలుగా గ్రామాలు ప్రత్యేక అధికారుల కొనసాగుతూ కొనసాగుతుండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల కేంద్రంలో ఈ విధంగా రోడ్లు ఉంటే గ్రామాలలో పరిస్థితిలో పూర్తి అద్వాన స్థితిలో ఉంటున్నాయి కాబట్టి అధికారులు స్పందించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కాలనీవాసులు పేర్కొంటు న్నారు కాలనీవాసులు సుంకరి భూమేష్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు



## ఓటర్ జాబితా పారదర్శకంగా రూపొందించాలి:జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17,నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో జరుగుతున్న ఇంటింటి ఓటర్ జాబితా నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు పరిశీలించి మాట్లాడారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని ఆయన సూచించారు.ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంజిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారినీ చూసి చలించిపోయిన రఘు



జన సముద్రం (డోర్నకల్ డివిజన్)మహబూబా జిల్లా కురవి మండలంలోని నేరడ చంద్రుతండలో గత రెండు రోజుల క్రితం తన విధి నిర్వహణకు కురవి మండలంలో నేరడ చంద్రుతండ వెళ్లిన రఘు కి పక్కనే దినంగా ఉన్న చిన్న బాలుడు కనిపించాడు అది గమనించిన రఘు స్థానికులను అడగగా చిన్నారుల తల్లి కరోనా మహమ్మారి వలన చనిపోయింది అని తెలిపారు వాళ్ళ అమ్మమ్మ వృద్ధురాలు కాలు విరిగి మంచం పట్టింది వెంటనే సాటి మనిషికి సహాయం చెయ్యాలి అనే సంకల్పం గల సామాన్య వ్యక్తి రఘు మనసు చలించి వెంటనే తన జేబులో కొంత డబ్బులు నీ పిల్లలకు ఇచ్చాడు మరియు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా ఈరోజు వల్ల గృహానికి వెళ్లి ఒకనెల రోజులకు సరిపడ 25 కేజీల బియ్యం కూరగాయలు,సరుకులు, దుప్పట్లు,బట్టలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో కల్లెపు పవన్,గూడూరు సంతోష్,కార్తీక్,శరత్ మరియు తండా వాసులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 17) హుజురాబాద్. హుజురాబాద్ పట్టణం శ్రీవీరబ్ర హ్మేంద్ర స్వామి వారి ఆలయంలో విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సంధర్భంగా స్వామి వారి పతాకావిష్కరణ గావించి,యజ్ఞమహోత్సవం, హోమం జరిపి దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విశ్వకర్మలచే బైక్ ర్యాలీ నిర్వహించి స్వామి వారి పటం వద్ద పూజ జరిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పండితులైన కోటగిరి ప్రవీణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడే అని అన్నారు.





## అమ్మాపురం గ్రామంలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ -17

అమ్మాపురం గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రవీణ్ శర్మ బ్రహ్మశ్రీ వినయకు మారశర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యాహవాచనం మండప ఆరాధన పతావిష్కరణ హోమాలు విశేషమైనటువంటి పూజలు జరిగాయి.విశ్వకర్మ పరమేశ్వరుడు హిందువులందరికి దేవుడు, విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవము దేశ వ్యాప్తంగా నిర్వహించే పండుగ. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు. వేద శాస్త్రాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను ప్రసాదం చేశాడు. ఋగ్వేదంలో ప్రస్తుతి %శీ%చబడ్డాడు. దేవతలకు వీరి వారసులైన విశ్వరూపాచార్యులు దేవ పురోహితులుగా చెప్పబడినారు. అలాంటి విశ్వకర్మ మహా యజ్ఞోత్సవం అమ్మపురం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూరి ఆంజనేయులు, పబ్బోజు శ్రీనివాస్. మామిళ్ళపల్లి రమేష్.నాగేష్ భరత్ యాకంతా చారి. వెంకటేశ్వర్లు. కమలాకర చారి మారోజు బ్రహ్మం సుభాష్ శ్రీపాద యాకందాచారి సదనందాచారి రాగి వెంకటరమణ రాగి సతీష్, రాజేష్. వెంకట్ రెడ్డి ఉప్పల్ రెడ్డి పంజాల సోమయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహం స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరికాదు.:- జన్నారం టిఆర్ఎస్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మరియు ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ముందర సీఎం రేవంత్ రెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం రోజున తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్ర శేఖర్, జనార్ధన్, భరత్,సుతారివినయ్ తదితరులు పాల్గొన్నారు.





# రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భాగ్యమ్మకు నివాళులు అర్పించిన,

## - ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.

జన సముద్రం (డోర్నకల్ డివిజన్)

కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్ మాతృమూర్తి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భాగ్యమ్మ మృతిచెందగా కురవిలో నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియపరచిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్. మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం.వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ కోర్నీ రవీందర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు.కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనువాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుకారాం నాయక్ దైదభద్రయ్య, కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ ,తదితరులు..



# స్వచ్ఛత హీ సేవ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు పరిశీలించి విద్యార్థులతో మానవహారం ర్యాలీ..

జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలోస్వచ్ఛత హి సేవ కార్యక్రమములో భాగంగా తేది.17.9.24 నుండి 2.10.24 వరకు 15రోజుల ప్రతి రోజు గ్రామాలలో కార్యక్రమాలను చేయవలసి ఉన్నది. ఈరోజు జిల్లా కలెక్టర్, తుక్కాపురం గ్రామములో స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో భాగంగా బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటడం జరిగింది. మరియు ఆ గ్రామములో బాగా పని చేసే ఎంపీడబ్ల్యూ సిబ్బందిని శాలువాతో సన్మానం చేసినారు.జిల్లా ప్రజా పరిషద్ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో ర్యాలి నిర్వహించి , మానవ హారం చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో డి ఆర్ డి ఓ,శ్రీ నాగిరెడ్డి జడ్పీ సీఈవో, శోభ రాణి డిపిఓజిల్లా పంచాయతి అధికారి సునంద అడిషనల్ డిఆర్డిఏ, సురేష్ ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ దినాకర్ స్పెషల్ అధికారి అంబిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , ఫీల్డ్ అసిస్టెంట్ వెను ఏపీ ఓ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాల్లో పూజలో పాల్గొన్న నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసంద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ మరియు భజరంగ్దళ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాలలో పూజాలో పాల్గొన్న నాయకులు ఆమిదాల శ్రీధర్ గౌడ్,వంగూరి సురేష్ యాదవ్,బండారి రాజు,పొగాకు మల్లేష్,ఆమిదాల బస్వరాజు గౌడ్, గణేష్ గౌడ్,చంద్రగాని శ్రీధర్ గౌడ్,ఆమిదాల రాజు గౌడ్, బొమ్మలపల్లి రాజు ,సిలు గురి వేణు, దేవం ొకొండ అశోక్, పంపరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ విమోచన దినోత్సవం

## - బిజెపి హబ్సిగూడ అధ్యక్షులు కక్కిరేణి హరీష్

జనసముద్రం దినపత్రిక సెప్టెంబర్ 17 ఉప్పల్ ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ రామంతపూర్ ప్రధాన రహదారిలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది . ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలకు డివిజన్లోని నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి ,చింతకింది ప్రవీణ్,పిసరి శంకర్ , హరిబాబు,అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్ ,భానోత్ రమేష్ నాయక్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి, సాధినేని గీత,మట్ట అరవింద్ గౌడ్, అనంతోజు శ్రీనివాసచారి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అధికారులకు వినతిపత్రం అందజేసిన గ్రామపంచాయతీ సిబ్బంది

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం రోజున గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శిరీషకు మరియు పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ 2024 సెప్టెంబర్ నేలలో ఇచ్చిన ఉత్తర్వులు మేరకు,రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు పనిచేస్తున్న కార్మికులందరికీ పేర్లతో 10 లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని చేయాలని ఏదైనా పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకు నందు చేయాలని ఈ ప్రీమియం మొత్తాన్ని సంబంధిత పంచాయతీ నుండి చెల్లించాలని కార్మికులు పేరుతో చేయించిన ప్రీమియం వివరాలను పంచాయతి రాజ్ శాఖకు అందించాలని కోరింది.గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పని చేస్తున్నారు గ్రామాలలో పారిశుద్ధం మంచినీటి సరఫరా వీధి లైట్లు డంపింగ్ యార్డ్స్ హరితహారం పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం తదితర పనులలో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటి వ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తూ వీరిలో అతి దిక్కుల దళితులు బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు సంవత్సరాలు తరబడి విధులు నిర్వయిస్తూ నేటికీ పని భద్రత ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు గ్రామాలలో పారిశుద్ధ పనులు చేస్తున్న సందర్భంలో ప్రమాదాలు జరిగిన అనేక మంది పంచాయతీ కార్మికులు మరణించారు. మరణించిన కార్మికులకు కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు దీంతో



మరణించిన కార్మికులు కుటుంబాలు రోడ్డున పడ్డాయి.గడ్డం ఈశ్వరయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, మాధవి, మల్లేష్, కిష్టమ్మ, లక్ష్మి, నాగమణి, భాస్కర్, అశోక్ వినతిపత్రం ఇవ్వనైనది.

# మట్టి గణపతి ఉత్సవ కమిటీ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

## సమ్మయ్య గౌడ్ చేతులమీదుగా లక్కీడ్రా తీసిన ఉత్సవ కమిటీ

మట్టి గణపతి ఉత్సవ కమిటీని అభినందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ బస్టాండ్ నందు గత 36 సంవత్సరాల నుండి మట్టి గణపతిని నవరాత్రులు పూజిస్తారు అందులో భాగంగా మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులు గా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజ చేసారు..కార్యక్రమం అనంతరం సమ్మిగౌడ్ చేతుల మీదుగా లక్కీ డ్రా తీయగా ఆకుతోట ఆర్యన్ గణనాధుని చేతిలోని మోతిచూర్ లడ్డును గెలుచుకున్నారు అదేవిధంగా కీర్తి పల్లవి నరేందర్ లు 3,116 రూపాయలకు కలశం స్వంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడు మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన ఉట్కూరి రవిశంకర్ గౌడ్ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఉద్యోగం చేసుకుంటూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వ హస్తాలతో కమిటీ సభ్యుల సహకారంతో ఎలాంటి ఆధునిక పరికారాలు లేకుండానే మట్టి గణపతిని తయారు చేసి ఉత్సవ కమిటీకి ప్రతి సంవత్సరం బహుమతిగా అందజేయడం గర్వించదగ్గ విషయమని రవిశంకర్ ను కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు కీర్తి సుధాకర్, ఉట్కూరి రాజు, ఉట్కూరి రవిశంకర్, యాదగిరి గౌడ్, వెంకటయ్య, బిక్షం లు మాట్లాడుతూ సమ్మన్న ఆశయం బలమైనదని ధర్మాన్ని కాపాడుకోవడం కోసం వారు వేస్తున్న ప్రతి అడుగు వెనక ఆ భగవంతుని ఆశీస్సులు వెన్నంటే ఉండి ముందుకు నడిపించే విధంగా చూస్తారని ప్రజల పక్షాన మీరు తప్పకుండా ఉంటారని మా అందరి సహాయ సహకారాలు మీకు ఉంటాయని ఆ భగవంతుడు మిమ్ములను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండే విధంగా చూస్తారని అన్నారు. భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలని పర్యావరణ పరిరక్షణకు మీరు చేసే ప్రయత్నానికి మా



యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఇక నుండి మీ ద్వారా మట్టి గణపతులను అందరికీ అందేలా చూస్తామని మట్టి గణపతి ఉత్సవ కమిటీని అభినందించారు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో పోలపల్లి వెంకటేశ్వర రెడ్డి,బోనగిరి శ్రీధర్, వల్లందాస్ రవి, కాంపాటి మహేందర్,రామడుగు శ్రీనివాస్,ఉట్కూరి యాదగిరి,కీర్తి యశ్వంత్ కుమార్, ఉట్కూరి రాకేష్,కీర్తి నవీన్, దామోదర్, సిద్ధార్థ,స్నేహాన్ష్ వెంకటయ్య,భిక్షం, కళ్యాణి, సరిత, లక్ష్మీ, కవిత, నవత,రీతు, సాక్షర , అనిత,శరణ్య,పద్మ, కమిటీ సభ్యులు కుటుంబాలతో సహా పాల్గొని గానానాధుని ఆశీస్సులు తీసుకున్నారు.

# 1948 సెప్టెంబర్17 తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహమే.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.య) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక పులిపాటి ప్రసాద్ వొకేషనల్ కాలేజి ఆవరణలో జిల్లా అధ్యక్షుడు మదారపు నాగరాజు అధ్యక్షతన 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమే అని సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను విలీనం కాదు,విమోచన కాదు, తెలంగాణకు ముమ్మాటికీ విద్రోహమే అన్నారు బ్రిటిష్ పరిపాలనలో ఉన్న 562 సంస్థానాలు భారతదేశంలో 1947 ఆగస్టు 17 అధికార మార్పిడి జరిగిన తర్వాత 559 సంస్థానాలు భారతదేశంలో ఉండగా మిగిలిన తెలంగాణ,జమ్ము కాశ్మీర్,జూనాగడ్ సంస్థానాలు స్వతంత్ర రాజ్యాలుగా కొనసాగుతా ఉన్నాయి . తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వన వెట్టి చాకిరికి,భూస్వామ్య, పెత్తందారులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహిస్తూ మూడువేల గ్రామీణ ప్రాంతాలను కమ్యూనిస్టు రాజ్యాలుగా ఏర్పాటు చేసుకుని, దున్నేవానికే భూమి అని 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది. తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నిజాం ఏడవ నవాబ్ ఉస్మాన్ అలీ ఖాన్, సైనిక అధిపతి కాసిం రిజ్వీ,రజాకార్లు కమ్యూనిస్టు నాయకుల పై దాడులు నిర్వహిస్తూ హత్యలు కొనసాగిస్తున్న క్రమంలో ప్రజలు తిరుగుబాటు చేసి తమ భూములను రక్షించుకోవడం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించారు. భారతదేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువ ఉండటం వలన ప్రజలు



ఉద్యమాలు నిర్వహించడంతో తమ ప్రభుత్వానికి ముప్పు ఉందని భావించి ఎలాగైనా తెలంగాణ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలనే దురాలోచనతో ప్రధాని నెహ్రూ- హోం శాఖ సర్దార్ వల్లభాయ్ పటేల్ లో ఒక దుర్మార్గమైన చర్య కు పూనుకొని 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో పేరుతో నిజాం నవాబుతో లోపాయికర ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణ ప్రాంతంలో ఉన్న కమ్యూనిస్టులను ఊచకోత కోస్తూ మహిళలపై మానభంగాలు చేస్తూ 300 వేల మంది ప్రజలను హతమార్చి భూములను స్వాధీనం చేసుకొని భూస్వాములకు కట్టబెట్టారు. సెప్టెంబర్ 17 వరకు జరిగిన ఈ దురాక్రమనను తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహం అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర దేశంలో జరుగుతున్న హిందూ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు నిజమైన నివాళులర్పించిన వాళ్ళ మైతమన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యుజిల్లా నాయకుడు గుగులోత్ విజయ్ టౌన్ నాయకులు మౌనిక, నందిని, లిఖిత, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివందనాలతో.పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు మాదరపు నాగరాజు





# గణేష్ నిమజ్జన కార్యక్రమం లో పాల్గున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జనసముద్రం జిల్లా ప్రతినిధి,:-గణేష్ నిమజ్జన కార్యక్రమం లో భాగంగా నిన్న రాత్రి భువనగిరి పట్టణంలో ని 60 గణేష్ మండప లను సందర్శించి న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈ సందర్బంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడు తు గణపతి ఆశీస్సులు భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పై ఉండాలి అని ప్రత్యేక పోజులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. పొత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగేళ్లపల్లి రవి కుమార్. బర్రె జహంగీర్. పిట్టల బాలరాజ్ చల్లగురుగుల రఘుబాబు కూర వెంకటేష్. కల్యా స్వాతి. ఈరాపాక నర్సింహా. అవైస్ చిస్తీ. మజర్. జగన్. గంగ. రాజేష్. కృష్ణ యాదవ్. శ్రీను. శాగంటి నర్సింహా. పడిగేలా ప్రదీప్. సతీష్. బిస్కోంట్ల సత్య నారాయణ తదితరులు పాల్గున్నారు.



# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

## ఫోటో రైటప్ విశ్వకర్మ సంఘ నాయకులు

యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి :శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి కార్యక్రమాన్ని శుభ మంగళవారం భువనగిరి పట్టణంలోని విశ్వకర్మ హాస్టల్ సంఘ భవనంలో , వడ్రంగి సహకార సంఘ కార్యాలయంలో విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లతో ప్రత్యేక విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బ్రహ్మం గారి గుడి పంతులు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమం లో విశ్వకర్మ సంఘం ట్రస్ట్ శాశ్వత సభ్యులు కుందారపు కృష్ణాచారి, కేమోజు అంజయ్య సార్, కార్యదర్శిలు వెల్దుర్తి రఘునాథ్, సొల్లేటి గోవర్ధన చారి, మనుమయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్లోజు ఉపేంద్ర చారి, వడ్రంగి సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటాచారి, స్వర్ణకార సంఘం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ చారి, కటిక మూజు ప్రతాప్, బ్రహ్మాచారి, నరేందర్, కుందారపు ప్రవీణ్, ఆంజనేయులు, నాగార్జున చారి అంజనేయులు గోపాల్ జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రోహిబిషన్ %ద% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు ఆదేశాల మేరకు డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం సోమవారం రోజున ముందస్తు సమాచారం మేరకు భువనగిరి పట్టణంలోని జంఖాన్ గూడ లో ఇంటి.నెం.2-5-73 గల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించగా అట్టి ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న ఖోస్లాపార,సబ్దాల్పూర్ గ్రామం,మాల్దా జిల్లా,పశ్చిమ బెంగాల్ రాష్ట్రమునకు చెందిన జహీర్ షేక్,తండ్రి:యామ్మిన్ షేక్ ను అదుపులోకి తీసుకుని అతని నుండి సుమారుగా (100) గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ ఎస్సై కి అప్పగించగా అతని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండు కి పంపించడం జరిగింది.ఈ సోదాలలో డిటిఫ్ ప్రోహిబిషన్ %ద% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిదధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని విక్రయించిన,నిల్వ వుంచిన,మాదకద్రవ్యాలను మత్తు పదార్థాలను సేవించడం నేరం అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ప్రోహిబిషన్ %ద% ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు గారు తెలిపారు.



## మద్దిరేవులలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి మండలం రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17:
మండలంలోనిమద్దిరేవుల గ్రామ పంచాయతీ ఈడిగపల్లి నందు మంగళవారం ఉదయం స్వచ్చత హీ సేవా కార్యక్రమ%శీ%లో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేసారు.గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి , సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ పెద్ద ఎత్తున గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని ప్రచారం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామంలో ఎప్పటికప్పుడు రోగులకు మందులు అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాల చుట్టూ మురికి నీరు ఉంటే తీసేయాలని, ప్రజలను కోరారు.పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతను గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది, క్లాప్ మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లు తదితర అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




## పశువేముల గ్రామంలో జరిగిన స్వచ్ఛత హి సేవా ర్యాలీ

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం.
స్వచ్ఛత హి సేవా 2024 ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా పశువేముల గ్రామ పంచాయితీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పశువేముల గ్రామము నందు స్వచ్ఛత హి సేవా ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదుపరి విద్యార్థులతో మానవహారం కార్యక్రమం చేపట్టి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సదరు కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కర్రా చిన రంగయ్య , ఉపసర్పంచ్ కిన్నెరా దేవదానం , పంచాయతీ కార్యదర్శి పి. బాబు లాల్ నాయక్ , స్కూల్ ప్రధానోపాధ్యాయులు భూసాని ఆసయ్య , సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పోచిమళ్ళ బాబు , నర్సింగ్ ఫకీరయ్య (పవన్) , శర్క కృష్ణ , ఫీల్డ్ అసిస్టెంట్ దోసాపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### నూతన బోరును ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, జనమసముద్రం న్యూస్ సెప్టెంబర్, 17 చిన్నమండెం మండలం కలిబండ హరిజనవాడలో మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 56 బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజ కవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వర్యులు తెలిపారు.

## అభినేత్ర, రాజంపేట ఎంపీ పరిధిలో ఎవరు ఇతను... ?? ఇతను బ్యాగ్రౌండ్ ఏంటి...??

**పెనగలూరు మండలం, టిడిపి ఎక్స్ మండల అధ్యక్షులు... "జి శివయ్య"కు ... టిడిపి ఎక్స్ ఎంపీటీసీ... "జి ఆదిలక్ష్మి"... గర్భసయ్యనా పుట్టిన తెలుగుదేశం నాయకుడు.. ఈ "అభినేత్ర"**

**2010లో తెలుగు యువతగా...!! 2012లో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శిగా...!! 2014లో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా...!! పనిచేసిన డైనమిక్ లీడర్... టిడిపికి నమ్మిన బంటు**

**"సిబిఎన్ ట్రస్ట్" ద్వారా ప్రజలకు, ఇప్పటికీ అనేక సేవలో చేస్తున్న అభినేత్ర**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని జన్మించిన తెలుగుదేశం యువ నాయకుడు..ఈ "అభినేత్ర"... తను 6సం,, చిన్న వయసులోనే తెలుగుదేశం జెండా పట్టి... తన తల్లి తండ్రి మధ్యన నడిచినా వ్యక్తి ఈ నాయకుడు, ఇతను 12 సంవత్సరాలు వయసులోనే ఉన్నప్పుడు తన తల్లి ఎంపీటీసీ గాను.. ఆ తరువాత తన తండ్రి మండల అధ్యక్షుడిగాను.. ఉండడం జరిగినది, తెలుగుదేశం యొక్క క్రమశిక్షణను నేర్చుకొని అప్పట్లోనే "చంద్రబాబు నాయుడు దగ్గర శభాష్ అనిపించుకున్న వ్యక్తి" ఈ అభినేత్ర... అంతేకాక అప్పటి నుండే తెలుగుదేశం అంటే ప్రాణానికి ప్రాణంగా ప్రేమిస్తూ నాయకుడి యొక్క లక్షణాలను వంట పెట్టుకుని తమ గ్రామంలోనూ, రాజంపేట తాలూకాలోనూ తెలుగుదేశం పార్టీకి పనిచేస్తున్నప్పుడు పసుపులేటి బ్రహ్మయ్య చేరదీసి నీలాంటోడు ఒక్కడు ఉంటే చాలు... "తెలుగుదేశం పార్టీకి నమ్మి నబంటువు"... అంటూ పొగడ్తలతో ముంచెత్తడం జరిగిందని చెప్పకు వచ్చారు, ఆ కష్టాన్ని చూసి 2009 లో చంద్రబాబు నాయుడుని కలిసినప్పుడు నీకు మన తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే నీకు మంచి పదవి ఇస్తాను. అంటూ అప్పట్లోనే హామీ ఇవ్వడం జరిగినది... ఆ తరువాత 2010 సంవత్సరంలో తెలుగు యువతగా... 2012లో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శిగా.... 2014లో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా.... పదవులు ఇవ్వడం జరిగినది, నన్ను నమ్మి చంద్రబాబు నాయుడు గారు నాకు ఇచ్చిన పదవులకు కష్టపడి పని చేశాను అని చెప్పుకొచ్చారు, అంతేకాక 2014లో రైల్వే కోడూరు కి ఎమ్మెల్యే టికెట్ అడిగితే చిన్న వయసు కదా నెక్స్ట్ టైం చూద్దాంలే నీవు పార్టీ కోసం కష్టపడుతున్నావు నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది అని చెప్పాడని 2019లో కూడా చంద్రబాబు నాయుడు గారిని మరియు లోకేష్ బాబుని ఎమ్మెల్యే టికెట్ కోసం అడిగానని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల వెంకట్రావు గారిని కూడా అడిగానని చెబుతూ, వారు నెక్స్ట్ టైం చూద్దాము నీకు ఏదో ఒక మంచి పదవి ఇస్తాము నీకు ఫీచర్ ఉంటుంది అని వాళ్ళ ముగ్గురు చెప్పారని చెప్పుకొచ్చారు... అంతేకాక 2024 లో చంద్రబాబు నాయుడు గారిని లోకేష్ బాబును మరియు అచ్చం నాయుడు గారిని నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరగా గట్టి పొత్తులు వల్ల ఇవ్వలేక పోతున్నారు, అయినను నీకు మంచి పదవి ఇస్తాము నీవు తెలుగుదేశం పార్టీకి కష్టపడిన కష్టానికి మంచి పదవి ఇస్తాము అంటూ చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే వాళ్ళని గమనించి టిడిపి పార్టీ అంటే ప్రాణం ఇచ్చే వ్యక్తి...!! అందరిలాగా... "ఊసరబిల్లి వేషాలు"... వేసే వ్యక్తి కాదు, ఈ అభినేత్ర అంటూ అభినేత్ర అభిమానులు శ్రేయోభిలాషులు చెప్పుకొస్తున్నారు.. పార్టీ పెద్దలు ఇటువంటి వాళ్ళని గమనించి... "నామినేటెడ్ పోస్టుల్లో"... ఉమ్మడి కడప జిల్లాకు సంబంధించిన ప్రజలకు సేవ చేసే పోస్టు ఇవ్వాలని తెలుగుదేశం అభిమానులు, మరియు అభినేత్ర శ్రేయోభిలాషి లు, మండలాల తెలుగుదేశం విశ్లేషకులు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, తెలియజేస్తూ చెప్పుకొస్తున్నారు.

## ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి, కలెక్టరేట్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 17 ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సమావేశ హాలులో... భువనేశ్వర్ నుంచి పిఎంఏవై గ్రామీణ్ మరియు అర్బన్ కు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 విధివిధానాలను ప్రారంభించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని గ్రామీణ, మునిసిపల్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రాంతాలలో 2023- 24 కు సంబంధించి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఒక కోటి కొత్త ఇండ్లకు భువనేశ్వర్ నుండి ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. అలాగే ఆవాస్ ప్లస్ 2024 యాప్ ను కూడా ప్రధానమంత్రి గారు ప్రారంభించారు.వర్చువల్ సమావేశం అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... గౌరవ ప్రధానమంత్రి జారీ చేసిన నూతన విధి విధానాలను ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఒక గూడు ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరైన వారందరూ త్వరగా ఇండ్లను పూర్తి చేసుకునేలా గృహ నిర్మాణ శాఖ చిత్తశుద్ధితో కృషి



చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించాలన్నారు. సొంత ఇంటిలో ప్రతి కుటుంబం ఆనందంగా జీవితం సాగించేలా అన్ని సౌకర్యాలు సమన్వయంగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం తుది దశలో ఉన్న గృహాలన్నింటిని త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులతో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, ఈఈ, డిఈ, ఏఈలు, గృహ నిర్మాణ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.డీటీలు తదితరులు పాల్గొన్నారు.





## టిడిపి కార్యకర్తను

## పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లెమండలం,రాయచోటి నియోజకవర్గం, జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 17 లక్కిరెడ్డిపల్లె,మండలం కాలాడివాండ్లపల్లెలో అనారోగ్యానికి గురైన మహబూబ్ బాషాను మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... మహబూబ్ బాషా పార్టీ కార్యకలాపాలలో చాలా చురుకుగా పాల్గొనేవారని నేడు ఈయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మహబూబ్ బాషా నాణ్యమైన మందులు వాడి త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కాలాడి వాండ్లపల్లెకు చేరుకోగానే గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలాడివాండ్లపల్లె గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. సమస్యలను త్వరగా పరిష్కరి స్తామని మంత్రివర్యులు వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి గారు, మదన్ మోహన్ గారు, బాబు రెడ్డి గారు, పవన్, అంజి, మహబూబ్బాషా బంధువులు, టిడిపి కార్యకర్తలు ప్రజలు, పాల్గొన్నారు



## నూతన వైయస్సార్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

రాయచోటి టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 17
అన్నమయ్య జిల్లాలో నూతన వైయస్సార్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం ప్రముఖులు
మాజీ ఎం ఎల్ ఎ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి ఆదేశముల మేరకు బుధవారం అనగా 18.9.2024వ తారీకు ఉదయం 10గంటలకు రాయచోటి బోష్ నగర్ లోని గౌరవ మాజీ ఎం ఎల్ ఎ శ్రీ ఆర్ రమేష్ రెడ్డి గారి మునుపటి ఆఫీస్ నందు అన్నమయ్య జిల్లా వై ఎస్ ఆర్ సి పి పార్టీ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమము వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా వై ఎస్ ఆర్ సి పి జిల్లా అధ్యక్షులు శ్రీ ఆకేపాటి అమరనాధ రెడ్డి చేతుల మీదుగా జరుగును కావున రాయచోటి నియోజకవర్గం లో మండలము లోని అందరు ప్రజాప్రతినిధులు మరియు వై ఎస్ ఆర్ సి పి నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## అన్నమయ్య జిల్లా, మేదరపల్లి

## చెక్ పోస్ట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ సెప్టెంబర్ 17 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేలూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సును రామాపురం మండలం మేదరపల్లి చెక్ పోస్టు వద్ద లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. జేసీబీ సాయంతో బస్సును, లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 18 సెప్టెంబర్,2024

## పామిడి లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 ( పామిడి ) అనంతపురం జిల్లా, పామిడి పట్టణం నందు భారతీయ జనతా పార్టీ, మన ప్రియతమ అధ్యక్షుడు ప్రధానమంత్రి, నరేంద్ర దామోదర్ మోడీ, జన్మదిన సందర్భంగా పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ నందు అనారోగ్యం తో ఉన్నవారికి సుమారు 300 మందికి అన్నదానం కార్యక్రమం. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు శతాధి వేడుకలు, జరుపుకోవాలని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్టీ మూర్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్ నాయక్. యు మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి. ఉపాధ్యక్షులు మల్లికార్జున ఆచారి. పామిడి యుమూర్చా మండలఅధ్యక్షులువిష్ణుకాంత్ శ్రీనివాసులు. చినరాయుడు సంజీవ. రామ్ నరేష్ జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ. కే. రాజు, అనిల్. మురళి. హాస్పటల్ సిబ్బంది మరియు డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి. యన్ డి ఏ కూటమి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వరద బాధితులకు 5 లక్షల విరాళం ఏపీ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ నాయకులు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, సెప్టెంబర్ 17, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం, విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల విరాళాన్ని మంత్రి నారా లోకేష్ కి మంగళవారం అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొలస సుధాకర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్స్ ప్రింటర్స్ కేంద్రాల నుంచి సేకరించిన విరాళం మొత్తం ఐదు లక్షల రూపాయలు చెక్కు ఇచ్చినట్లు తాడేపల్లిలోని మంత్రి కార్యాలయంలో అందించామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రావూరు రాజశేఖర్, (అమోఘ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అనంతపురం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహదేవ్ రాజు (మహదేవ్ క్రియేటివ్స్, పామర్రు), గౌరవ అధ్యక్షులు రాంబాబ పృథ్వీ (ప్రింట్ వరల్డ్ భీమవరం), రాష్ట్ర ఉపాధ్యక్షులు సొలసా సుధాకర్ (వాసవి గ్రాఫిక్స్ కొయ్యలగూడెం), రాష్ట్ర కోశాధికారి చిగటపు నాగబాబు (ఎస్ఎస్ స్టార్ ఫ్లెక్స్ మొగల్తూరు), గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ షేక్ ఖాజావలి కేకే డిజిటల్స్ మంగళగిరి పాల్గొనడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ flex ప్రింటర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ సందర్భంగా సహకరించిన రాష్ట్ర అసోసియేషన్ సభ్యులందరికీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలస సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు

## టీచర్ల కే రక్షణ లేనప్పుడు మా పిల్లలకు రక్షణ ఉంటుందా వాపోతున్న తల్లిదండ్రులు



సంబేపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,17 రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి కి కరెంట్ షాక్.విద్యార్థులపై కొరవడిన పర్యవేక్షణ. ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లిన ఉపాధ్యాయురాలి పై చెయ్యి చేసుకోన్న ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీకళా.ప్రిన్సిపాల్ పై వాగ్వివాదానికి దిగిన ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులు. టీచర్ లకే రక్షణ లేనప్పుడు మా పిల్లలకు రక్షణ ఉంటుందా అంటూ నిలదిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.జిల్లా సమన్వయ అధికారిణి శ్రీమతి మాధవి లత ఉమ్మడి జిల్లాల గురుకుల పాఠశాలల పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి. విధుల పట్ల నిర్లక్ష్యం ఆలసత్వము వహిస్తున్న ఇలాంటి జిల్లా సమన్వయ అధికారిణి ని తొలగించి ఆర్డీవో స్థాయి అధికారిని నియమించవలసిందిగా విద్యార్థినీయుల తల్లిదండ్రులు కోరుచున్నారు. ఇలాంటి అధికారులు ఉండడంవల్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు నిర్వీర్యం అవ్వడానికి అవకాశం ఉంది. తక్షణమే వేరే డిపార్ట్మెంట్ అధికారులచే అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పామిడి లో అట్టహాసంగా స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమం.

## ఈ కార్యక్రమన్ని ఊరేగింపు గా చేసిన ప్రభుత్వఅధికారులు, విద్యార్థులు.




జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 ( పామిడి ) అనంతపురం జిల్లా, పామిడి పట్టణం గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర నినాదాలు చేస్తూ మండల కేంద్రమైన పామిడి లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులు, పట్టణ వాసులు, అన్ని గ్రామ పంచాయతీలలో కూడా స్వచ్ఛ భారత్ సేవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం. అక్టోబర్ 2 వరకు జరుగుతాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పొడి చెత్త తడి చెత్త పై విద్యార్థులకు, అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ. ఎంఈఓ గేయే నాయక్. పంచాయితీ ఈవో చంద్రశేఖర్. మెప్మా చంద్రశేఖర్. మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మరియు జనసేన అధ్యక్షుడు ధనుజయ్, కే. రాజు, షేక్షవాలి, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముక్క సాయి వికాస్ రెడ్డి చొరవతో...!! 348 ఇల్లు, అఘామేఘాలమీద సర్వే పనులు ప్రారంభం..

**- నిర్వాశితులందరికి న్యాయం చేస్తాం...!! భూములు,ఇళ్ళు కోల్పోయిన వారికీ, పరిహారం ఇప్పిస్తాం,ఆర్ ఆర్ 2 లో చేర్చుతాం ఎమ్మెల్యే అరవ శ్రీధర్..!!**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 17 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట అగ్రహారంలో ఆర్ఆర్టు 348ఇళ్ళు సర్వే పనులను యుద్ధప్రాతిపదికన చేయిస్తున్నామని యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం స్థానిక అధికారులు తమను పట్టించుకోలేదని, ఎన్ని మార్లు తమ సమస్యలను తెలిపినా అర్జీలను ఇచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని,మీరైనా న్యాయం చేయాలనీ రైల్వే కోడూరునియోజకవర్గటిడిపిపార్టీఇంచార్జ్ముక్కారూపానందరెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి , రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రజలు కోరగా వారు అధికారులను ఆదేశించి మంగళవారం సెర్వే పనులను మొదలుపెట్టారు.

సంవత్సరాలుగాతమసమస్యలనుఎవరూ పట్టించుకోలేదని చెప్పిన వెంటనే సానుకూలంగా స్పందించడమే కాక సర్వే పనులను మొదలు పెట్టించిన ముక్కా రూపానంద రెడ్డి గారి కుటుంబానికి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు నిర్వాశితులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సన్మానించిన గ్రామ ప్రజలు,

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కోటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ పెన్షన్ అసోసియేషన్ భవనం నందు జరిగిన ఈ.వి పెరియార్ రామస్వామి నాయకర్ 145వ జయంతి కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం. ఏపీ స్టేట్ పెన్షన్ అసోసియేషన్ భవనం నందు. ఇ.వి పెరియార్ రామస్వామి 145వ జయంతి సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ ద్రావిడ ఉద్యమ నేత, సంఘసంస్కర్త, హేతువాది, సామాజిక ఉద్యమకారుడు ఇవి పెరియార్ రామస్వామి నాయకర్ 145 వ జయంతి సందర్భంగా నివాళు లర్పించడం జరిగింది. ఆయన ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఉండాలంటే సమానంగా ఉండాలి అలాంటి పరిస్థితి రావాలంటే...విద్య ద్వారానే ముందుకెళ్లాలి... .తమిళనాడు రాష్ట్రంలో రాజకీయ నాయకుడిగా తన చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మనువాదుల వ్యవస్థను దూరం చేసి దళిత బహుజనులను సమాజంలో విద్య ద్వారానే బాగుపడుతుందిఅని చెప్పి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పెరియార్ రామస్వామి నాయకర్. స్వతంత్ర పోరాటంలో కూడా ఆయన పాత్ర ఎంతో కీలకంగా ఉన్నది ప్రతి వ్యక్తి కులవృత్తులు మానుకొని జనజీవన స్రవంతిలో కలిసిపోండి అని చెప్పిన వ్యక్తి ఇ.వి పెరియార్ రామస్వామి నాయకర్. భారతదేశంలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ లతో సమానుడు రామస్వామి నాయకర్ . డప్పు మరియు జానపద కళాకారులు రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ పెరియార్ రామస్వామి నాయకర్ దేశంలో గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు అదేవిధంగా అంబేద్కర్ సమారుడని చెప్పడం జరిగింది. దళిత నాయకులు మాచవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల వారందర్నీ కూడా ఏకం చేసిన మహోన్నత వ్యక్తి పేరు రామస్వామి నాయకర్ అన్నారు. స్వతంత్ర పోరాటంలో కూడా ఈయన పాత్ర కీలకంగా ఉందని అన్నారు అందరు కూడా ఈ యొక్క సిద్ధాంతంతో బహుజన సిద్ధాంతంతో ఈ ఒక దేశాన్ని పంపించారని అన్నారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ పెరియార్ రామస్వామి నాయకర్ దేశంలో రాష్ట్రంలో ఇలాంటి మహానుభావులు యొక్క జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆయన బీసీలకు ఆయన యొక్క చట్టం కోసం ఎంతో పోరాటం చేసిన వ్యక్తి అని మహాత్మ జ్యోతిరావు పూలే అక్క సిద్ధాంతం కోసం బహుజన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తులని అన్నారు.

## బీడు భూముల్ని సాగులోకి తీసుకొచ్చే ప్రయోగమే డి ఆర్ పి మోడల్




చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 17 చిన్నమండెం మండలం కొత్తపల్లి మరియు పోలేమెరపల్లి గ్రామపంచాయతీ నందు బీడు భూముల్ని సాగులోకి తీసుకురావడం కోసం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగిరెడ్డి పొలంలో డిఆర్పి మోడల్ తయారు చేస్తూ రైతులతో మీటింగ్ పెట్టుకునిమండలపాయింట్పర్సన్సుబ్రమణమాచారి మాట్లాడుతూ డిఆర్పి మోడల్ లోని అంశాలను ఈ విధంగా తయారు చేసుకోవాలి. దీని ఉద్దేశం ఐదు నుండి 10 సంవత్సరాలు రైతులు ఎటువంటి పొలం పెట్టకుండా బీడు భూములుగా ఉన్న వాటిలో ఈ మోడల్ ను చేయవచ్చును ఈ మోడల్ కు 5 నుండి 10 ఎంఎం వర్షపాతం వస్తే ఇందులోని పంటలు పండుతాయి డిసెంబర్ నుండి ఫిబ్రవరి పై మూడు మాసములు వర్షాలు లేని నన్ను మార్చి నుంచి 5 నుండి 10%ఎవి% వర్షం పడడం ప్రభావితం అవుతాది 25 ఎంఎం వర్షపాతం కావాలి మన ప్రకృతి వ్యవసాయ విధానానికి ఐదు నుండి 10 ఎంఎం వర్షం చాలు ఒక ఎకరంకు 400 కేజీలు ఘనజీవామృతం వేయడం వల్ల బ్యాక్టీరియా మైకోరైజా అభివృద్ధి చెంది తేమను పట్టుకునే శక్తి భూమికి పెరుగును ఈ డ్రౌట్ ప్రూఫ్ మోడల్ లో మొత్తం ఆరు రకాల విత్తనాలు అవసరమవుతాయి ఒక ఎకరానికి విత్తనాల మోతాదు ఈ విధంగా ఉన్నాయి ఆముదం 1/2 కేజీ కంది 1/2 కేజీ గోరుచిక్కుడు 200 గ్రాములు అలసందలు 1/2 కేజీ అనుములు 1/2 కేజీ సజ్జలు 1/2 కేజీ ఈ విత్తనాలన్నీ సీడ్ పిలైటేజేషన్ ద్వారా అనగా చెరువులోని బంకమట్టి తెచ్చి మట్టిని జల్లెడ పట్టించి ఘనజీవామృతం జల్లెడ పట్టించి బూడిద జల్లడ పట్టించి బీజామృతం మరియు నీరు ఈ యొక్క ఆరు రకాల విత్తనాలను ఒక టబ్బులోకి విత్తనాలు తీసుకుని ఒక్కొక్క రకం వారిగా బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఆ విత్తనాలకు మొదట పొరగా బంకమట్టిని తో బాగా కలియతిప్పాలి మరల బీజామృతం లో చందుకొని రెండు లేదా మూడు టైమ్స్ ఘనజీవామృతం పొడిని వేస్తూ బాగా కలుపుకోవాలి చివరగా బూడిద కూడా వేస్తూ బాగా తిప్పాలి ఇలా చేసుకున్న వాటిని విత్తన గుళికలుగా తయారవుతాయి వీటిని నీడ లో ఆడపెట్టుకొని విత్తనం సైజు కు మూడోవంతు సైజు విత్తనగులిగ తయారయ్యే వరకు ఉంటుంది ఈ గులగులు భూమిలో ఆరు నెలల వరకు భద్రంగా ఉంటాయి విత్తనంలోని పిండం బతకాలంటే ఎనిమిది నుంచి 12% తేమ ఉండాలి విత్తనంలో నాలుగు శాతం కంటే తక్కువ తేమ ఉంటే శ్వాస ఉండి విత్తనం బ్రతుకుతుంది నాలువై నాలుగు నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న విత్తనం సజీవుగా ఉండి విత్తనం చెక్కుచెదరదు ఐదు నుండి 15 వర్షం పడితే గులిగిల్లో విత్తనం ఈ విధంగా తయారు చేసుకున్న విత్తనాల్లో ముందుగా ఆముదం మొక్కకున్నా లక్షణాలు తక్కువ వర్షపాతం లో కూడా పండే పంట ఆముదం మూడు నెలలు వరకు గెలవస్తుంది ప్రతినెల గెలకొసుకొని 9 నెలల కాలం పాటు పంటనిస్తుంది ఆకుపై కాండంపై పౌడర్ లాంటి పదార్థం ఉండడం వల్ల తక్కువ వర్షపాతం లో కూడా పంట నిస్తుంది 2 కంది పంటలు వేరు వ్యవస్థ 15 అడుగుల లోతు వరకు పోతుంది పెరిగే మొక్క ఆకును రాల్చే మల్చింగ్ లాగా చేస్తుంది ఆకులు భూమిని కప్పి ఉంచడం వల్ల త్వరగా నీటి ఆవిరి పోదు మూడు అనుములు ఎక్కువగా ఉంటాయి ఒకసారి పూతకాయ వచ్చిన తర్వాత పొదగా అవుతుంది నేలపై పడిన ఆకులు భూమిపైన అట్టగట్టుకుని పోయి భూమి లోని తేమ ఆవిరిపోదు ఘనజీవామృతం వల్ల సూక్ష్మజీవులు పెరిగి నేలను గుల్లబారుస్తాయి నాలుగు అలసందలు అన్ని రకాల పురుగులకు ఆహారంగా ఉపయోగపడును తీగల అల్లుకొని మొత్తం నేలను కపి ఉంచును బీడు భూముల్లో గడ్డి కుళ్ళిపోయి ఎరువుగా మారను జీవ ఆచార్యంగా ఉపయోగపడును ఐదు గోరుచిక్కుడు సీజన్ లేకుండా ఎల్లకాలం పండే పంట 20 సెంట్లు లల్లో 90 నుండి 150 కేజీలు పంటనిస్తుంది ఒక కేజీ 30 రూపాయలు అన్న రైతుకు మంచి ఆదాయం వస్తాయి రాజస్థాన్ రాష్ట్రంలో గమ్ తయారు కోసం ఈ పంటను పండిస్తున్నారు ఆరు సజ్జలు పీచు వేరు వ్యవస్థ కలిగిన రెండు లేదా మూడు అడుగుల లోతు వరకు వేరువేవస్తా నుండి నేలను మెత్తగా అయి వేలు ద్వారా నీరు భూమిలోకి దిగును అంతేకాకుండా ఈ సజ్జ అణువులు అలసందలు కంది మొదలైనవి పశువులకు మేతగా ఉపయోగపడతాయి అని వారు తెలియజేశారు కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ బి వి రమణ ఐ సి ఆర్ పి లు కృష్ణవేణి. కృష్ణమ్మ. ఇంద్రావతి. రమాదేవి నాగిరెడ్డి. మల్లేశ్వరి. రెడ్డి మోహన్ మరియు గ్రామ రైతులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పన నా ఆశయం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.....**

**- పరిసరాల పరిశుభ్రతపై మెప్మా ఆర్పీలు.... పురపాలక సంఘ ఉద్యోగులతో సమీక్షించిన ఎమ్మెల్యే రాము.....**




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.17. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనే తన లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం ప్రారంభించారు.

అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, పురపాలక సంఘ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలతో కలిసి ఎమ్మెల్యే రాము స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో గుడివాడ పట్టణ పరిధిలోనిమెప్మా ఆర్పీలు, సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగులతో పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవాల్సినచర్యలపైఎమ్మెల్యేరాము సమీక్షించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా.... గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే మనం ఏదైనా సాధించవచ్చని..... ఆ దిశగా ఇప్పటికే గుడివాడలో ఐ లవ్ గుడివాడ ప్రాజెక్ట్ ను ప్రవేశపెట్టి, స్వచ్ఛ గుడివాడ రూపకల్పన దిశగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవడం మనందరి బాధ్యతని.... ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ గుడివాడను రూపొందిస్తామని ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు జరుగుతాయని మున్సిపల్ కమిషనర్ బాల సుబ్రహ్మణ్యం తెలియచేశారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో అవగాహన కలిగించే ప్రతిరోజు ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

అనంతరం ప్రొజెక్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛతాహి సేవ సందేశాన్ని అధికారులు ఎమ్మెల్యే రాము వీక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎంసుజాత,మున్సిపల్ డి.ఈ ప్రవీణ్,పురపాలక సంఘ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ & డి. ఎం చింతా. జనార్ధన్





వైయస్సార్ జిల్లా జనసముద్రంన్యూస్ సెప్టెంబర్ 17. వైయస్సార్ జిల్లా మైదుకూరు పట్టణం డిపో గ్యారేజ్ మరియు బస్టాండ్ పరిసరాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహి సేవా ప్రాముఖ్యం గురించి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మరియు డిపో మేనేజర్ చింతా. జనార్ధన్ వివరించారు. అలాగే ర్యాలీ, ప్రతిజ్ఞ,మానవహారం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మరియు డిపో మేనేజర్ చింతా.జనార్ధన్., సూపర్డెంట్ పద్మలత, టి ఐ 3 సరోజ, ఏడీసీ ఉమాదేవి, ఆర్. టి సుశీల ,ఇంధనం డిసి చలపతి ఆర్మీ సెక్షన్ డి సి జయమ్మ , హెడ్ కానిస్టేబుల్ పుల్లయ్య, కానిస్టేబుల్ సంజీవయ్య,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ సుబ్బయ్య, ఏపీ పీటీడీ డిఇఎ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఎడిసి సిద్దయ్య, ఏడీసీ నాయక్, డిపో నిగా నేత్రం గుంటిముక్కల మహబూబ్ బాషా , కే ఎం పి ఎల్ విశ్వరూప ఆచారి మెకానికులు విభాగం అజయ్ బాబు,నిరంజన్,నాగన్న, నజీర్ భాష, కాజా, ఆర్టిస్ట్ బాబు, అసిస్టెంట్ మెకానికల్ విభాగందుబ్బశ్రీనివాసులుపిశ్రీనివాసులు,మురళి,రాజు,సుబ్బారెడ్డి,అసిస్టెంట్ మెకానికుల విభాగం అప్రెంటిస్ విభాగం కిషోర్,గోవర్ధన్,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి విజయ భాస్కర్ దంపతులు.



జనసముద్రం న్యూస్
రంపచోడవరం సెప్టెంబర్ 17:
మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ జాతీయప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరులు శాఖ అభివృద్ధి మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాద పూర్వకంగాకలిసి,రంపచోడవరం నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలు భూమి అధికంగా ఉందని గత ప్రభుత్వం తొలగించిన సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించాలని, పోలవరం విలీన మండలాల చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎటపాక మండలాల ప్రజలు పడుతున్న కష్టాలను వివరించి, వారికి పోలవరం ప్యాకేజీని ఇప్పించి, వారికి పునరావాసం కల్పించాలని లోకేష్ కి కోరడం జరిగింది.
ముఖ్యంగా పోలవరం విలీన నాలుగు మండలాల చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎటపాక ప్రజలు పడుతున్న కష్టాలపై లోకేష్ కి వివరించి, వారికి ప్యాకేజీ ఇప్పించి పునరావాసం కల్పించాలని కోరడం జరిగింది.
అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నందున ఖాళీలను భర్తీ చేయాలని కోరడం జరిగింది. దీనికి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు.

## లక్కిరెడ్డిపల్లి లో ప్రధాని పుట్టినరోజు వేడుకలు



లక్కిరెడ్డి పల్లె రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17
లక్కిరెడ్డిపల్లి నందు ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు వేడుకను కేక్ కట్‌చేసి ఘనంగా కూటమి నాయకులు నిర్వహించారు ప్రధాని పుట్టినరోజు రోజున బిజెపి రాజుగారు, టిడిపి జనసేన నాయకులను ఆహ్వానించి పండ్లు పంచి కేక్ కట్ చేసి నరేంద్ర మోడీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు రాజుగారు మాట్లాడుతూ మన భారతదేశాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్న విజనారి నాయకుడని ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన నాయకుడు అని కొనియాడారు ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని చెప్పారు
ఈ కార్యక్రమంలో బిజెపి రాజు, ఆంజనేయులు, విశ్వనాథ్, కావలి ఆంజనేయులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయరావ్





రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17.
ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ఓబులవారిపల్లె పంచాయతీ స్వచ్ఛతాహి సేవా ప్రాముఖ్యం గురించి మండల అభివృద్ధి అధికారి సగిలి. విజయరావు వివరించారు. అలాగే ర్యాలీ, ప్రతిజ్ఞ,మానవహారం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఈ ఓ పి ఆర్ డి , పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిది
. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17
మహబూబాబాద్ జిల్లాలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవవేడుకలశుభాకాంక్షలుతెలియజేసారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి బి ఎస్ యు ఎమ్మార్పీఎస్ పిర్యాదు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17
మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల(బాలుర) విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ప్రిన్సిపాల్ పై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని నేడు మహబూబాబాద్ జిల్లా మైనార్టీ అధికారి కి బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద మంద శశి కుమార్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ కుమార్ వినతి పత్రం అందజేశారు

## నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17,
పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి.
మంగళవారం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగాజరిగాయి. పుట్టినరోజుసందర్భంగా కూటమి నేతలు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన కేక్ కట్ చేసి ప్రధాని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య వ్యక్తి నుండి అసమాన వ్యక్తి గా ఏర్పడి ప్రపంచ దేశాల ముందు భారతదేశాన్ని ముందుకు నడుపుతున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మోదీ ప్రధాని అయిన తరువాత దేశ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించాయని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, కంభంపాటి అనిల్ కుమార్, కూనిశెట్టి వెంకటేశ్వర్లు మరియు పలువురు ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సేవా హీ స్వచ్ఛత చీపురు పట్టు -చెత్తను నెట్టు ప్రగతికి అదే తొలిమెట్టు



జనసముద్రం న్యూస్
చింతూరు సెప్టెంబర్ 17:
చట్టి గ్రామం జాతీయ ప్రధాన రహదారి వద్ద ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు
ఆరోగ్యానికి మేలు ఆర్ డబ్ల్యు సి ద్వారా వచ్చే నీరు, కలుషితమ అవ్వకుండా నీరు కలుగ చేసుకోవాలి మీరు, త్రాగునీటి వనరుల శుభ్రత మన ఆరోగ్యానికి ఎంతో భద్రత మంచినీటి వనరులను కాపాడుదాం మన దాహార్తిని పూర్తిగా తీర్చుకుందాం, వీధి కులాయిల నుండి వచ్చే నీరు ఎన్నడు మీరు. నీటిని సంరక్షిదాం, కరువును తరుమ కొడదాం. కలుషిత నీరు త్రాగవద్దు రోగాలను కొనితెచ్చుకోవద్దు.
మరుగుదొడ్డి వాడకం ఆరోగ్యానికి శుభదాయకం. పరిశుభ్రత ప్రజలకు ఎంతో భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఒకరికి ఆరోగ్యానికి ప్రధాన పరిశుభ్రత ప్రజలందరికీ ఎంతో భద్రత చెత్త నుండి సంపద చేద్దాం రండి ముందర మురికి కాలువల శుభ్రత మొదలుపెడదాం రండి ముం చీపురు పట్టు చెత్తను నెట్టు ప్రగతికి అదే తొలిమెట్టు పర్యావరణాన్ని రక్షించండి భావితరాలను సంరక్షించండి మీ ఇంట ఉన్న మురికి నీటి నిలువలు మీ అనారోగ్యాలకు నిలవలు మనలో మార్పు తెచ్చుకుందాం మన గ్రామాన్ని స్వచ్ఛంగా గ్రామంగా నడిపిద్దాం అనే నినాదాలు తో చట్టి గ్రామం మెయిన్ రోడ్ జంక్షన్ లో చట్టి గ్రామ సర్పంచ్ రవ్వ భద్రమ్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు, వైద్యశాఖ సిబ్బంది గ్రామ పెద్దలు చట్టి జంక్షన్ నుండి ర్యాలీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రోడ్ పై మట్టి తీసి వేయాలని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజల విజ్ఞప్తి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం.
గత 10రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మండాది గ్రామంలో సైడ్ కాల్వలోని మట్టి అడ్డుపడి కాలువ లోని మురికి నీరు కొంతమంది ఇండ్లలో కి చేరింది
. దీంతో పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గత శనివారం మధ్యాహ్నం రాముల వారి దేవస్థానం వద్ద సైడ్ కాల్వలోని మట్టిని తీసి రోడ్ పై పోయటం జరిగింది. దీని వల్ల శనివారం మధ్యాహ్నం నుండి మరియు ఆదివారం ఆ మార్గంలో నిత్యం తిరిగే పట్లవీడు-ముటుకూరు, యర్రబాలెం ఆర్టీసీ బస్సు ని ఆర్టీసీ అధికారులు ఆపి వేయటం జరిగింది. దీంతో పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజలు మాచర్ల వెళ్ళాలంటే ఇబ్బంది పడ్డారు. దీనిపై పంచాయతీ సెక్రటరీ గిరీష్ గార్ని జనసముద్రంన్యూస్ మంగళవారం వివరణ కోరగా బుధవారం ఉదయం 10గం.ల నుండి రోడ్ పై పోసిన మట్టి ని తొలగిస్తామని, గంట, రెండు గంటల లోపు పూర్తి చేస్తామని జనసముద్రంన్యూస్ వెల్దుర్తి మండల రిపోర్టర్ హనుమంతరావు కి చెప్పటం జరిగింది. అలాగే సంబంధిత అధికారులు ఇప్పటికైనా రోడ్ పై పోసిన మట్టి తీసి బస్ వచ్చే విధంగా సహకరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శిగా పల్లికంటి వెలసన్.



జనసముద్రం న్యూస్ ప్రతినిధి
మధిర సెప్టెంబర్ 17,
సిపిఎం పార్టీ సెంటర్ శాఖా మహాసభ ఈరోజు ఏపూరి మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తేలపోలు రాధాకృష్ణ, పాపినేని రామ నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థని మెరుగుపరచాలని, ఇటువేలకురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకి ప్రజలకి నష్టపరిహారం వెంటనే అందించాలని, ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి వెంటనే ప్రారంభించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించాలని, పేద ప్రజలకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు అందించాలని,రోడ్లు మరమ్మతు చేయించాలని, మిషన్ భగీరథ ద్వారా పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని, తదితర సమస్యలపై పోరాటాలు చేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది.
శాఖా కార్యదర్శిగా పల్లి కంటి విల్సన్.సిపిఎం పార్టీ సెంటర్ శాఖ కార్యదర్శిగా మల్లికంటి విల్సన్ ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పల్లి కంటి విల్సన్ కు టౌన్ కమిటీ, శాఖ సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## గ్రామ సభ నిర్వహణలో ప్రపంచ రికార్డు సాధించిన పవన్ కళ్యాణ్ కు అభినందనలు జనసేన అధినేత డిప్యూటీ సీఎం సారథ్యం భేష్ నిమ్మన పల్లి పవన్ కుమార్



లక్కిరెడ్డిపల్లె రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత అయినా పవన్ కళ్యాణ్ సారథ్యంలో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 13326 గ్రామపంచాయతీలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహణకు గాను ప్రపంచ రికార్డు దక్కాడంతో రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామసభల గాను వరల్డ్ రికార్డ్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ నందు గుర్తింపు లభించడం జరిగిందని ఇందుకు సంబంధించిన రికార్డు పత్రాన్ని మెడల్ ను సోమవారం రోజు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వరల్డ్ రికార్డ్ యూనియన్ అఫీషియల్ రికార్డ్ మేనేజర్ శ్రీ క్రిస్టఫర్ టైలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ నివాసంలో నిర్వహించడం ఎంతో సంతోషమని సినిమా అయినా రాజకీయమైనా రికార్డులు సాధించడం పవన్ కళ్యాణ్ కి సాధ్యమని జనసేన నాయకులు అన్నారు. జన సైనికులు కూడా ఉప ముఖ్యమంత్రి బాటలో కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి జన సైనికులు తమ వంతు కృషి చేయాలని జనసేన నాయకులు నిమ్మలపల్లి పవన్ కుమార్ తెలిపారు

## ఏపీ కి మూడు రోజుల పాటు వర్ష సూచన



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17, అమరావతి.
పశ్చిమమధ్య బంగాళాఖాతం ఆగ్నేయదిశగా కొనసాగుతున్న వాయుగుండం.. నేడు, రేపు, ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు..పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడే అవకాశం..
గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్.వాతావరణ శాఖ వివరణ.

## పోషకాహార వారోత్సవాల కార్యక్రమం



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి సెప్టెంబర్.17.
స్థానిక దొనకొండ మండలంలోని గంగ దేవి పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని మాట్లాడుతూ చిరుధాన్యాలు. పెసలు. అలసందలు. శనగలు . కూరగాయలు. పండ్లు. పాలు. గుడ్లు ప్రతిరోజు ఆహారంలో ఉండే విధంగా తీసుకోవాలని గర్భవతులకు . బాలింతలకు తగు సూచనలు సలహాలు అందించారు తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషక విలువలతో కూడిన ఆహారం తినవలెనని. సిహెచ్. సుభాషిని వివరించారు ఆ తర్వాత గర్భవతులకు. శ్రీమంతం. అక్షర బాష్యము కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాక్టివిటీ సూపర్వైజర్. కె. ఆదిలక్ష్మి. ఏఎన్ఎం. స్వరాజ్యలక్ష్మి. ఆశ వర్కర్లు. అంగన్వాడి టీచర్లు. గర్భవతులు. తల్లులు. బాలింతలు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## గుడివాడ రూరల్ మండలం లో దొండపాడు గ్రామంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు జరిగాయి.



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.17.
దొండపాడు గ్రామపంచాయతీ నందు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మానవహారం ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు అంగన్వాడి హెల్త్ సిబ్బంది మొదలగువారితో ఏర్పాటు చేయడమైనది

## భారీగా పట్టుబడిన గోవా మద్యం





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 17,
పల్నాడుజిల్లా, మాచర్ల నియోజకవర్గం, నాగార్జునసాగర్.
నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి సమీపంలో గల తెలంగాణ-ఆంధ్ర చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం 5గం.లకు గోవా రాష్ట్రం నుంచి గుంటూరు కు తరలిస్తున్న మద్యం పట్టిబడినట్లు మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ తెలియజేశారు. అనుమానాస్పదంగా ఉన్న దోస్త్ వాహనాన్ని తనిఖీ చేయగా..1236 ఫుల్ క్వార్టర్ బాటిల్స్, 72 బీర్ కేసులు తరలిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేశామని అన్నారు. వాహనం నడిపే డ్రైవర్ తోపాటు మరో వ్యక్తి ని అదుపులోకి తీసుకున్నామని రూరల్ సీఐ తెలిపారు.

## ర్యాలీ.పరిసరాల శుభ్రతను పాటించాలి.సర్పంచ్ ఓబులేష్.



జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 17 పుల్లల చెరువు.
గ్రామస్థులు ఇళ్లతోపాటు,పరిసరాల శుభ్రతను పాటించాలని సర్పంచ్ బడిపాటి.ఓబులేష్ అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసం గా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఓబులేష్ మాట్లాడుతూ, నేటి నుండి ఆగస్టు 2 వ తేదీవరకు పదిహేను రోజులు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగాపరిసరాలను శుభపరచుకొనుట,శానిటేషన్ లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.
గ్రామాలు,వీధులను,ఇంటి పరిసరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మల,మూత్ర విసర్జన చేయకుండా ఇంకుడు గుంట లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాటివీరన్న చేరువుకట్టపై,సచివాలయం1 చుట్టుపక్కల శుభ్రతను పాటించేందుకు గ్రామస్థులు సహకరించాలన్నారు..సచివాలయం 1 నుడి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ కాకుమాను.శరత్ బాబు,ఐసిడిఎస్ సూపరవైజర్ శివలక్ష్మి,ఎంసీవో శామ్యూల్,ఎంపిటిసి1 మెడికొండ.రాధాకృష్ణ,జడ్పి హై స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ కె.కృష్ణయ్య,వార్డు మెంబర్ కె.సుందరరావు, పంచాయతీ కాశ్రయదర్శి హనుమంతు నాయక్,డీఏ సత్యనారాయల,ఏఎన్ ఎం మేరీ,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వరాల గ్రామ పంచాయితీ లో జాతీయ పతాకం ఆవిష్కర



జనసముద్రం సెప్టెంబర్ 17 వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో పంచాయితీలో తెలంగాణ విమోచన దినోత్సవం కల్వరాల గ్రామ పంచాయితీలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నర్మద జాతీయ జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది,ఆశా వర్కర్స్, అంగన్ వాడి టీచర్స్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## వరద బాధితులకు "చేయూత" – టీవీఎం వాకర్స్ క్లబ్, మధిర





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 17, పరోపకారంమహాద్యేయం- ఎదుటి వారిని ఆదుకొవటం, ఇతరులకు సహాయం చేయటం.....

ఈ మాటలు అన్ని మానవత్వం విలువలు పెంచుతాయి అని, ఆ "భగవంతుడు " ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలుగజేస్తాయని ప్రతి దైవ గ్రంధాలు తెలియజేస్తాయి.

సరిగ్గా అదే బాటలో పయనిద్దాం అని ఖమ్మం జిల్లా పాలన అధికారి ముజమిల్ ఖాన్ ఏర్పాటు చేసిన "నా ఖమ్మం కోసం నేను " అనే కార్యక్రమంను ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య ఎంపీడీఓ బి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాంబాబు, వైద్యులు డా పృథ్వి, డా వీరబాబు, డా అనిల్ కుమార్ పిలుపు మేరకు (మండల అధికారులు) స్థానిక మధిర టౌన్ లో టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులు కొన్ని వస్తువులు బట్టలు, బియ్యం, స్టీల్ సామానులు దయార్ద హృదయంతో వితరణ చేసి సంఘ సేవకుడు కొండయ్య ద్వారా మంగళవారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేసినారు. ఇంకా ప్రముఖ ఆర్యవైశ్య మిత్రులు దొడ్డ శ్రీనివాసరావు స్టీలు సామానులు, బట్టలు, దారా నాగభూషణం, స్టీలు గిన్నెలు, బట్టలు, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మక్కెన నాగేశ్వరావు 50స్టీల్ ప్లేట్ లు కొత్తవి వితరణ చేయగా ప్రముఖ కవి సామాజిక సేవకులు ఆర్యవైశ్య మిత్రులు పుల్లఖండం చంద్రశేఖర్ కొత్తవి వాటర్ క్యాన్లు, రాచకొండ వెంకటేశ్వ రావు పాతవస్త్రాలు ఇంకా ఇతర టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులు బట్టలు వితరణ చేసారు.

ఇలా మానవసేవే మాధవ సేవగా భావించి మంచి దాతృత్వ స్వభావంతో వరద బాధితులకు సహాయం అందించిన టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులకు ఎంపీడీఓ బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు. అదే విధంగా సామజిక సేవకుడు కొండయ్య కృషి వెలకట్టలేనిది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇ ఒ పి ఆర్ డి టీ. ఎల్. ఎన్ శాస్త్రి, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు గణపతి పూజలలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి యాపగాని తండా గ్రామంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి. అనంతరం వారికి యూత్ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు గ్రామ యూత్ పాల్గొన్నారు.



## మార్గమధ్యంలో పోగొట్టుకున్న చరవాణిని సంబంధిత భాద్యునికి అప్పగించిన మధిర టౌన్ యస్ ఐ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 17, ఆత్కూరు గ్రామానికి చెందిన మీనుగు వెంకట చైతన్య , ఆత్కూరు గ్రామం నుండి మధిర కు మోటార్ సైకిల్ పై వస్తుండగా తన సెల్ ఫోన్ పోయినది అని మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా టౌన్ యస్ ఐ,ఎన్. సంధ్య విచారణ చేపట్టి ట్రేస్ చేసి వారి ఫోన్ ను ఈరోజు అనగా తేదీ 17-09-2024 న అప్పగించడం జరిగింది. ఈ సందర్భగా బాధితుడు టౌన్ యస్ ఐ కు కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది.

## ఛత్తీస్ గఢ్ లో ఉపాధ్యాయుని హత్యను ఖండిస్తున్నాం. టి పి టి ఎఫ్ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17

మహబూబాబాద్ జిల్లా లో ఛత్తీస్ గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొండ్ పల్లి గ్రామంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు దూది అర్జున్ హత్యను టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. గొండ్ పల్లి గ్రామంలో మూతపడిన పాఠశాలను తెరిపించాడనే కారణంగా ఉపాధ్యాయున్ని మావోయిస్టులు ప్రజాకోర్టులో హత్య చేశారనే వార్తలు దిగ్భ్రాంతికిగురి చేశాయి. ఈ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నాం. పీడితుల పక్షాన పని చేస్తూ వారి అభివృద్ధికి పోరాడుతున్నామని చెప్పుకునే మావోయిస్టులుబడితెరిపించాడనేఆరోపణలపైచంపేయడం నమ్మశక్యంగా లేదని టీపీటీఎఫ్ భావిస్తుంది. ఈ హత్య వెనుక నిజానిజాలు వెలికి తీసి దోషులను శిక్షించాలని కోరుతున్నాం. కారణాలు ఏవైనా ఉపాధ్యాయున్ని హత్యగావించడం తీవ్ర దుశ్చర్యగా ఖండిస్తున్నాం.

ఉపాధ్యాయున్ని చంపడం నిజమే అయితే ఇలాంటి చర్యలు వారి పోరాటానికి ప్రజలను దూరం చేస్తాయని, ప్రజలఆగ్రహానికిగురికావాల్సివస్తుందనిగ్రహించాలి.

చుంచు శ్రీశైలం, అధ్యక్షులు. పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి. టిపిటిఎఫ్‌మహబూబాబాద్ జిల్లా

## ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 :



సర్వ సృష్టి మనగడకు కారణభూతుడైన విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని చిత్రపటాన్ని శోభయాత్రగా తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించి విశ్వకర్మ పతాక ఆవిష్కరణ చేసి తీర్థప్రసాద వితరణ చేశారు

ఈ కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షులు అనుమోజు బాలకృష్ణమాచారి, కోశాధికారి గుగ్గిళ్ళ వేణుమాధవ్ ఆయా గ్రామాల విశ్వబ్రాహ్మణ ముఖ్య బాధ్యులు పోలోజు సదాచారి, రాంపల్లి వెంకట చారి, కందుకూరి సత్యనారాయణ, వేమునూరు సంపత్, రంగు రాజేందర్, పోలోజు వెంకటరాజం, కొత్తపెల్లి శ్రీకాంత్, రామోజీ కృష్ణమాచారి, సిలుమోజు శ్రీకాంత్, శ్రీరామోజు రాములు, జగదీశ్వర్, రాములు, రాజయ్య, వివిధ సంఘాల నాయకులు , శ్రీమూర్తి రమేష్, కాశవేణి నరసయ్య, నునుగొప్పుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు

## ముళ్ల పొదలతో నిండిపోయిన అభివృద్ధి కి నోచుకోని మధిర మునిసిపాలిటీ లో భాగమైన ఇల్లెందులపాడు గ్రామం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 17, మధిర మున్సిపల్ లో విలీనమైన గ్రామం ఇల్లిందలపాడు లో నీరుకొండ బలరామమూర్తి వారి ఇంటి ముందు ఇంట్లోకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉంది, రాత్రిపూట పాములు తిరుగుతున్నాయి మొన్న నాలుగు రోజుల క్రితం కమీషన్ గారు వచ్చినప్పుడు రెండు ట్రాక్టర్లు డాక్టర్లు చెత్త కోయటం బలరామమూర్తి గారి ఇంటి ఎదురుగా వెళుతూ అడిగిన మళ్లీ వచ్చి చెత్త చెట్లు కోసుకుని వెళ్తామని చెప్పి ఇంతవరకు గ్రామంలోకి రావలేదు కమిషనర్ గారు స్వయంగా ఊర్లోకి వచ్చి కూడా మా బజార్ కి రావట్లేదు నాకు 80 సంవత్సరాలు వయసు నాకు మోకాలు నొప్పి ఉండటం వలన నేను చెత్త కంపను తొలిగించలేక పోతున్నాను నా మనవళ్ళు రేత్రి 8:30 టైంలో స్కూల్ నుంచి వస్తున్నారు రాత్రిపూట పాములు తిరుగుతున్నాయి కనుక దీనిపై మున్సిపల్ కమిషనర్ గారు మున్సిపల్ చైర్మన్ గారు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా నీరుకొండ బలరామ్మూర్తి గారు కోరుచున్నారు

## అంత మా ఇష్టరాజ్యమే అంటున్న ల్యాబ్ అధికారులు.








చౌడాపూర్ సెప్టెంబర్ 17(జనసముద్రం న్యూస్): అంత మా ఇష్టరాజ్యమే అంటున్న చౌడాపూర్ మండల కేంద్రంలోని ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్యం..అర్హత లేని వారితో రక్త,మూత్ర పరీక్షలు చేయిస్తు నిరుపేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డయోగ్నోస్టిక్ సెంటర్ యజమాని.

..అనారోగ్యంతో ఉండి ఇబ్బందులు పడుతున్న వారికీ డాక్టర్లు రక్త,మూత్ర పరీక్షలు చెయ్యాలంటూ డయాగ్నోస్టిక్ సెంటర్లకు పంపిస్తే వారు తమ ఇష్టం వచ్చినట్టు రిపోర్టను సృష్టిస్తున్నారు. టాయిపాయిడ్,మలేరియా,డెంగ్యూ,పసిరికలు ఇతర వ్యాధులు లేకపోయినప్పటికి ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్లో మాత్రం అన్ని వ్యాధులు ఉన్నట్టు సృష్టించి రిపోర్ట్స్ ఇస్తున్నారు. చౌడాపూర్ లో రక్త,మూత్ర పరీక్షలు చేసుకున్నవారు మహబూబ్నగర్ వెళ్లి పరీక్షలు చేయించుకోగ ఇక్కడ వచ్చిన వ్యాధులు అక్కడ రాకపోవడం దాంతో ప్రజలు మాకు ఎదో అయిందని భయందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న పత్రిక విలేకరులు స్థానికి తహసీల్దార్,గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి ఎస్,కే డయోగ్నోస్టిక్ సెంటర్ నీ సందర్శించి వివరాలు అడగగా అక్కడ పని చేస్తున్న యువకుడు ఇంటర్ సిఇసి చేశాను అన్నారు. డయోగ్నోస్టిక్ సెంటర్ పెట్టి సంవత్సరం దాటిపోయిన ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు లేవు ఇట్టి విషయం పైన అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరడం జరిగింది.

## సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు ముమ్మాటికి విద్రోహమే
## ముంజాల రాజేందర్ గౌడ్ఎంఏ బీఈడీ ఉస్మానియా యూనివర్సిటీ

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17



మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు, గౌడ జన హక్కులపోరాటసమితి. మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బీసీ రాజ్యాధికారా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ .ఆపరేషన్ పోలో అమరవీరులకు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లతో భారత ప్రభుత్వానికి లొంగిపోయిన నిజాం రాజు తద్వారా విలీనం నిజాం ప్రభువుకు, రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం వలన ఈ ప్రాంతం విలీనం అయినది, ప్రజలకు విమోచనం జరిగింది భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో తో తెలంగాణ ప్రజల మానప్రాణాలను తీయడం విద్రోహంఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించడం జరిగింది

భారతదేశమంతా కూడా బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం నిజాం రాజు చేతిలో బందీగా ఉంది. భారతదేశమంతా స్వతంత్ర పోరాటం చేస్తుంటే తెలంగాణ ప్రాంతంలో ప్రజలు తెలంగాణ సాయుధ పోరాటం ఎంచుకొని నిజాం ప్రభువుకు మరియు రజాకార్లకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటనలు చేస్తూ పోరాటం ముందుకు సాగించారు. ఆగస్టు 15 1947 లో భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం ప్రభువు చేతిలో ఇంకా బందీగా ఉంది,యావత్‌భారతదేశ ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాన్ని అనుభవిస్తుంటే తెలంగాణ ప్రాంతంలోని ప్రజలు నిజాం నిరంకుషానికి బలైపోతూనే ఉన్నారు, ఒకవైపు సాయుధ పోరాటం వల్ల నిజాం రాజుకు ముచ్చమటలు పటిస్తున్న తెలంగాణ ప్రజలు , రజాకార్లను, దేశ్ ముఖులను ఊర్ల నుండి తరిమికొడుతుంటే, ఇది ఒక విప్లవాత్మకమైన మార్పుగా వెళుతుందని దక్షిణాది రాష్ట్రాల్లో సాయుధ పోరాట ప్రభావం చూపెడుతుందని భావించిన భారత ప్రభుత్వం ఆనాడు ఆపరేషన్ పోలో చేపట్టి మిలటరీతో తెలంగాణ ప్రాంతమైనటువంటి హైదరాబాదు స్టేట్ ని భారత దేశంలో కలుపుకునేందుకు నిజాం రాజు పై దండయాత్ర చేయడం జరిగింది అలా తీసుకున్న చర్యనే ఆపరేషన్ పోలోగా ఆనాటి భారత ప్రభుత్వం చెబుతుంది. భారత దేశ మిల్టీ హైదరాబాద్ స్టేట్ లో అడుగుపెట్టి నిజాం రాజుకు వ్యతిరేకంగా రజాకారులతో ప్రత్యక్ష యుద్ధం లో దిగారు ఇలా కొన్ని రోజులు సాగినటువంటి ఆపరేషన్ పోలో కి తలొగ్గిన నిజాం ప్రభువు భారత దేశ హెూం శాఖ మంత్రి అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి లొంగిపోయి హైదరాబాద్ స్టేట్ ని భారత దేశంలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. కానీ, ఆనాటి భారతదేశప్రభుత్వంతెలంగాణలోజరుగుతున్నటువంటి సాయుధ పోరాటం, ఇక్కడ ప్రజల చైతన్యాన్ని గమనించి ఈ చైతన్యమంతా కూడా దక్షిణాది రాష్ట్రాల్లో కచ్చితంగా వ్యాపిస్తుందని దాని ప్రభావం యావత్ భారతదేశంపై పడుతుందని దానివల్ల భారతదేశం అంతా కూడా కమ్యూనిస్టు దేశంగా మారే అవకాశం ఉందని గ్రహించి ఆపరేషన్ పోలోను చేపట్టడం జరిగింది. ఈ ఆపరేషన్ పోలో ముసుగులో రజాకారులను, సామాన్యులను, ఒక వర్గ ప్రజలను మరియు సాయుధ పోరాటం వీరులను అంతం చేయడం జరిగింది. మరోవైపు చరిత్రకారుల పుస్తకాల్లో తెలంగాణ ప్రజల మానప్రాణాలను ఆపరేషన్ పోలో ముసుగులో దోచేశారని, కుప్పల కొద్దీ శవాలు విలిన తర్వాత బయటపడ్డాయని అనేకమంది మహిళలు మానాలు కోల్పోయారనిచరిత్రకారులపుస్తకాల్లోలిఖించబడ్డాయ, అందుకనే కమ్యూనిస్టులు ఈ రోజును విద్రోహ దినంగా ప్రకటించాయి, మరోవైపు భారతదేశం దీన్ని విలీనం ప్రక్రియగా ప్రకటించి ఇక్కడి ప్రజలను నిజాం నిరంకుశ పాల నుండి విమోచనం చేశామని ప్రకటించడం జరిగింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెప్టెంబర్ 17 యొక్క ఆనవాళ్లు లేకుండా చేయడం జరిగింది. ఈ రోజును ఒక ప్రత్యేక దినంగా తెలంగాణ అస్తిత్వానికి గుర్తుగా ఆపరేషన్ పోలో అమరవీరులకు, సాయుధ పోరాట అమరవీరులకు ఇక్కడ ప్రజల త్యాగాలకు గుర్తుగా ఈ రోజును జరుపుకాకుండా, చరిత్రను చెప్పుకునే అవకాశం లేకుండా చేసింది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనిఆంధ్రపెత్తందారులు , ఆనాటి ముఖ్యమంత్రులు ఇలా చరిత్ర కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతుంటే ఇక్కడి ప్రజలు చైతన్యవంతమై 1969లో విద్యార్థి ఉద్యమం చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని మా హక్కులను మేము కాపాడుకుంటామని పోరాటం చేశారు ఆనాడు వందలాదిమంది విద్యార్థుల ప్రాణాలను బలికున్నారు ఆంధ్ర పెత్తందార , ముఖ్యమంత్రులు. ఆ తర్వాత తెలంగాణ వాదం కొన్ని రోజులు మరుగునపడిన 2001 తర్వాత అది రాజకీయ ఉనికిని పుచ్చుకొని మరో ఉద్యమంగా మారింది అలా సాగుతున్న ప్రయాణంలో 2009లో ఉద్యమం ఉధృతంగా మారి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగింది వేలాదిమంది ప్రజలు ఆత్మ బలిదానాలు చేసుకున్నారు ప్రపంచ చరిత్రలో త్యాగాలు చేసిన వీరులను చూశారు కానీ ఆత్మ బలిదానాలు చేసుకున్నటువంటి అమరవీరులను తెలంగాణ ప్రాంతంలోని చూశాను, ఎందుకంటే ఒకవైపు భారత దేశ ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల పైన చేస్తున్నటువంటి అణచివేతను తీవ్రంగా ప్రతిఘటిస్తూన్న, నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజలను చూసి కొంతమంది వారి ఆత్మ బలిదానాలు వలన చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వాలు ప్రకటిస్తాయి అనుకున్నారు, అలా చాలా మంది అమరులయ్యారు అలా అమరులైన ప్రతి అమరుడికి జోహార్లు అర్పిస్తూ, తెలంగాణ అస్తిత్వ పోరాటం ప్రపంచానికే ఆదర్శమని ఇక్కడ ప్రజలు చెబుతుంటారు చివరిగా వివిధ పార్టీలు సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగురవేసిఅమరవీరులకునివాళలర్పిస్తూకార్యక్రమాలు నిర్వహించిన అధికారికంగా సెప్టెంబర్ 17న ఇంతవరకు నిర్వహించలేదు కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా ప్రకటించి అధికారికంగా నిర్వహించబోతోంది దానికి తెలంగాణ ప్రజల తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ దినోత్సవం రోజున ముందుగా సాయుధ పోరాటం, విద్యార్థి ఉద్యమం, మలిదశ ఉద్యమంలో అమరులైనటువంటి వీరులకు, ఆపరేషన్ పోలో అమరులైనటువంటి అమాయక ప్రజలకు, వీరులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు సరైన న్యాయం చేసి, ఉద్యమమే ఊపిరిగా బతికినటువంటి ఉద్యమకారులను గుర్తించి వారి త్యాగాలకు తగిన గుర్తింపుని ఇవ్వాలని వారికి ఉద్యమకారుల పెన్షన్లతో గౌరవించాలని ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల్లో ఇళ్లను కట్టించి ఇవ్వాలని అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పెషల్ కోటను ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులతరఫునకోరుకుంటున్నాం. ఏదేమైనాప్పటికీ చరిత్రలో తెలంగాణకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం ఇక్కడ ఆధిపత్య కులాలుమరియుఆంధ్రపెత్తందారులుముఖ్యమంత్రులు చేసి, అమరవీరుల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా చేయడం దుర్మార్గమని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మన చరిత్రను ప్రపంచం మొత్తానికి తెలియజేసే విధంగా పుస్తకాలను రూపొందించి దేశ, విదేశాలకు తెలంగాణ చరిత్రను వ్యాప్తి చెందేలా చేయాలని కోరుకుంటూ ధన్యవాదాలు

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17




మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ జెండా ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు జాటోత్ రాంచందర్ నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనమందు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహిస్తుందన్నారు అలాగే ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేసి చూపించిందన్నారు ఏ ప్రభుత్వానికి దక్కని ఘనత యొక్క కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు ప్రజల ఆదరణతో ముందు ముందు మరిన్ని సంక్షేమ పథకాలను వారికి చేరవేస్తామని ఇందులో భాగస్వాములుగా ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేయడం అనేది చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు, అలాగే ఎందరో ఉద్యమకారుల, ప్రాణాలు ఎదురొడ్డి నైజాం రాజులను ఎదిరించినా పోరాటాల ఉద్యమ ఫలితమే, సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నేడు తెలంగాణ విముక్తి యోచన ప్రజాపాలన దినోత్సవం అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ జిల్లా ఎస్పీ, రామ్నాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్, పోలీస్ శాఖ వారు, వైద్య శాఖ వారు అటవి విశాఖ వారు, రెవెన్యూ శాఖ, వారు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా నాయకులు, ఉద్యమ కారులు,...

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వంతో ముందుకు వెళ్దాం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్:17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో ముందుకు వెళ్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున బ్రాహ్మణ పెళ్లి,వెంకిర్యాల గ్రామాలలోని అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జహంగీరు మాట్లాడుతూ నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు మట్టి మనుషులతో బంధువులు పట్టించి తిరుగుబాటు చేశారన్నారు.భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం జరిగిందన్నారు.4,000 మంది వీరులు అమరులయ్యారన్నారు.3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా అవతరించాయన్నారు.10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందన్నారు.ఈ పోరాటం అనేక హక్కుల్ని సాధించిందని రక్షిత కౌలుదారి చట్టం,భూసంస్కరణల చట్టం,తెలుగు భాషను మాతృభాషగా తేవడం లాంటి అనేక





హక్కులు,సౌకర్యాలనుఈపోరాటంసాధించిందన్నారు.ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధంలేని ఆర్ఎస్ఎస్ దాని రాజకీయ విభాగమైన బిజెపి పార్టీ ఈ పోరాటం హిందువులకు,ముస్లింలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు.
ఆనాడుజరిగిన పోరాటంలో హిందువులు,ముస్లింలు కలిసిపోరాడారన్నారు.అదేవిధంగాకులాల కతీతంగా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,పార్టీ మండల కార్యదర్శి గాడిశ్రీనివాస్,నాయకులుచింతల సుబ్బారెడ్డి,ఎరుకలి బిక్షపతి,సయ్యద్ఉమర్,ఎల్లంలసత్యనారాయణ,బాల బోయిన జంగయ్య,ఓవలదాసు సతీష్,బండారు శ్రీరాములు,మందకిరణ్,శ్రవణ్,శివకుమార్,ఉపేంద ర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న.... దుగ్గెంపూడి కృష్ణారెడ్డి

**- దుగ్గెంపూడి అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి**
**- పాత్రికేయుల సమావేశంలో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి**

జనసముద్రం న్యూస్,
సెప్టెంబర్ 17 (బూర్గంపహాడ్):
బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీని ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి భ్రష్టు పటిస్తున్నారని పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాకలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న దుగ్గెంపూడి అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీని వలన కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దిగజారి పోతుందన్నారు. ఇటీవల కాలంలో ఆయన చేసేకార్యక్రమాలుఒంటెద్దు పోకడ తలపిస్తున్నాయని, అనేక మంది అమాయకులను మోసం చేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాడని కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల




కాలంలో ఓ మహిళ నాయకురాలు పబ్లిక్ దుగ్గెంపూడి కృష్ణారెడ్డి చేసే పనులపై బహిరంగ విమర్శలు చేసినప్పటికి మండల అధ్యక్షుడు, ఆ పార్టీ ఇతర నాయకులు కూడా ఆమె చేసిన ఆరోపణలు తిప్పికొట్టలేకపోయారని అన్నారు. అలాగే సారపాక పలుచోట్ల ఆయన అక్రమాలకు పాల్పడుతున్నాడని, అమాయకులను మోసం చేస్తూ ఇంటి స్థలాలు, ఇండ్లు కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. స్వయానా తన సొంత తమ్ముడిని మోసం చేసి ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నాడని విమర్శించారు. అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్లు ఆపు చేస్తూ ఒక మండల స్థాయి నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తున్నాడని వాపోయారు. రాబోయే రోజుల్లో దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మండల అధ్యక్షులుగా కొనసాగితే స్థానిక ఎన్నికల్లో గానీ, ప్రజల్లో గానీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దుగ్గెంపూడిపై చర్యలు తీసుకోవాలని, ఆయన స్థానంలో మరొకరిని అర్హులైన వారిని బూర్గంపాడు మండల అధ్యక్షుడిగా నియమించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నేతలు విచారణ చేపడితే అన్ని బాగోతాలు బయటపడతాయని బహిరంగంగానే విమర్శించారు. ఆరోపణలను రుజువు చేయడానికి ఎప్పుడైనా, ఎక్కడైనా సరే సిద్ధమని మోహన్ రెడ్డి బహిరంగంగా సవాల్ విసిరారు. రాబోయే కాలంలో అతని అరాచకాలకు వ్యతిరేకంగా అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దుగ్గెంపూడి చేతిలో మోసపోయిన బాధితులు కూడా ఉండటం విశేషం.

# ఖానాపూర్ నుండి బెల్లంపల్లి వరకు నేషనల్ హైవే రహదారి ని అనుమతి ప్రకటించాలి.

## జన్నారంలో నేషనల్ హైవే కు టోల్ గేట్ అమర్చాలి

ఖానాపూర్ నియోజకవర్గం
(జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 17
ఖానాపూర్ నుండి బెల్లంపల్లి వరకు నేషనల్ హైవే జాతీయ రహదారిని అనుమతించి ప్రకటించాలని ఖానాపూర్ మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారునేషనల్ హైవే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ మీదుగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. జిల్లాలోని ఖానాపూర్ ఎస్టి నియోజకవర్గం ఖానాపూర్ మీదుగా నేషనల్ హైవే రోడ్డుకు అధికారులు పూర్తి విచారణ జరిపి నూతన రహదారికి జగిత్యాల జిల్లా మెట్ పల్లి వరకు నేషనల్ హైవే కు అనుమతి ప్రకటించారు.
అదేవిధంగానిర్మల్ జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గం నుండి మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి వరకు నేషనల్ ఐవే అనుమతి ప్రకటించాలని, రహదారి పొడవున ఉన్న కడెం దస్తురాబాద్, మంచిర్యాల జిల్లా జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట్ హాజీపూర్ మంచిర్యాల మీదుగా బెల్లంపల్లి నేషనల్ ఐవే వరకు అనుమతిప్రకటించాలి.ఖానాపూర్ నియోజకవర్గంలో ఉన్న అటవీ ప్రాంతంలో (కడెం నుండి జన్నారం వరకు,) అదేవిధంగా (జన్నారం నుండి తపాలాపూర్ చెక్ పోస్ట్ వరకు, ఓవర్ బ్రిడ్జి వేసి నేషనల్ ఐవే లైన్



కు అనుమతి ప్రకటించాలి.
ఈ నేషనల్ హైవే అనుమతి కోసం ఖానాపూర్, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మండలాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, గ్రామస్తులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేరే విధంగా రోడ్డుపై నిరసనలు ప్రభుత్వఅధికారులకు వినతి పత్రాలు అందజేయాలి. ఇలా ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు రహదారిపై నిరసనలు చేయడం వలన నేషనల్ హైవే రోడ్డుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అదిలాబాద్ ఎంపీ, పెద్దపెల్లి ఎంపీ, పార్లమెంటులో ఒత్తిడి తేవాలి, కవ్వాల్ అటవీ ప్రాంతంలో ఉన్న పాండపూర్ చెక్ పోస్ట్ నుంచి లక్ష్మీపూర్, దస్తురాబాద్, ఇంధన్ పల్లి, మందపల్లి, జన్నారం,చింతగూడ,మహమ్మదబాద్, తాపాలాపూర్ చెక్ పోస్ట్ వరకు 30 కిలోమీటర్ల మేరకు ఐవే రోడ్డుకు అనుమతి ప్రకటించాలని ప్రజలు, ఇరువైపులా వెళ్లే ప్రయాణికులు, చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు.
జన్నారంలో నేషనల్ హైవే రహదారికి అనుమతి వచ్చిన తర్వాత ప్రభుత్వం టోల్ గేట్ ఏర్పాటు చేయాలి.జన్నారం మండలం రహదారి పొడవున ఆనుకుని ఉన్న కొత్త, పాత పైడిపల్లి, చింతగూడా, బొమ్మెన, మహమ్మదాబాద్, తపాలాపూర్, రోటి గూడ, తిమ్మాపూర్, సింగరాయపేట్, మల్యాల, దొంగ పెల్లి, అల్లీ నగర్, గ్రామాలను కలుపుకొని జన్నారం మండల శివారులో, పై గ్రామాల కుటుంబాలు నివాసం ఉండేటట్లు అనుమతి ప్రకటించాలి. జన్నారం ను ఎస్టీ నియోజకవర్గంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ప్రకటించాలి.
బెల్లంపల్లి నేషనల్ హైవే నుండి ఖానాపూర్ నేషనల్ హైవే వరకు అనుమతి ప్రకటించే వరకు, కేంద్ర రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు అసెంబ్లీ పార్లమెంటులలో ఒత్తిడి తేవాలి.

# మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు సబ్సిడీ ప్రతలు అందజేత.



సెప్టెంబర్ 17 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆద్వర్యంలో మహాలక్ష్మి పథకం లో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ ధ్రువపత్రాలను చింతపల్లి మండలంలోని మెదుగుల మల్లేపల్లి గ్రామానికి చెందిన రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు రేషన్ డిలర్ అందజేశారు.ఈకార్యక్రమంలో అల్వాల రమేష్ రేషన్ డీలర్ తోకల లింగయ్య వనం వెంకట తమ్ముడు యాదవ్ మునగాల శంకరాచారి గండు వెంకటేష్ తోకల సైదులు కోలుకులపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలి:వెంకట్ రాములు



సెప్టెంబర్17(జనసముద్రంన్యూస్చింతపల్లి) చింతపల్లి మండల పరిధిలోని గడియా గౌరారం గ్రామం లొ జై శ్రీ రామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రముఖ వ్యాపార వేత్త వరికుప్పల వెంకట్రాములు,మాజీ సర్పంచ్ ఊజ్జిని విద్య సాగర్ రావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,శోభాయాత్ర లో పాల్గొన్నారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ భక్తి భావంతో పూజలు జరుపు కోవాలని కోరారు. అదేవిదంగా వినాయకచవితి ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పూజలు చేసుకోవాలని అన్నారు. విఘ్నాలు తొలగించే వినాయకుడి కృప మండల ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెందాలని, ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో తంగెళ్ళ శ్రీనివాసులు మరియూ జైశ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు

# విగ్రహం తెచ్చిన వివాదం





**-తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే...**
**-తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరికాదు..**

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 ఉప్పల్ ప్రతినిధి: రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహంస్థానంలోరాజీవ్గాంధీవిగ్రహాన్నిఆవిష్కరించడాని కి వ్యతిరేకంగా ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని,తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి ,రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తారని, తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్న లేవరు రాజకీయాల్లో బతికి బట్టకట్టలేదని
ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి సూచించారు.
ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించిన బిజెపి నాయకులు

దామరచర్ల మండలం.సెప్టెంబర్ 17.
(జనసముద్రం న్యూస్):
భారతదేశ ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు,ఇట్టి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల నాయకులు అనిపిరెడ్డినాగిరెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో అరవింద్,బద్రి తదితరులు పాల్గొన్నారు.




# విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహెూత్సవం :- జన్నారం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవాన్ని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని జన్నారం బిజెపి మండల నాయకులు విశ్వకర్మ భగవాన్ జయంతిని నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల వీధిలో జన్నారం బిజెపి మండల నాయకులు విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు వేసి అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు మాట్లాడుతూ జగతికి సృష్టి విశ్వకర్మ అని ఆయన ఆశయాలను సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, రావుల సూర్యం, జలపతి, జగన్, విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఉప్పుల శ్రీనివాస్, విజయ్, శోభన్, నాగరాజు,అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.సెప్టెంబర్ 17. (జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలోనిర్వహించారు, అనంతరం పతాక ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ ప్రజలను విముక్తి కల్పించి భారత దేశంలో విలీనం చేసిన అప్పటి కాంగ్రెస్ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని తెలంగాణ విమోచన దినోత్సవంలో ప్రధాన పాత్ర పోషించినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంటు కిరణ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర నాగు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు కందుల నరసింహ రెడ్డి,సయ్యద్ ఖాదర్,ఆకారపు గోపాల్,కొమ్ము దాస్,తాళ్లపల్లి విజయ్,ఓర్సు వెంకటేశ్వర్లు,సందాల శంబయ,దారగాని జనార్ధన్,బత్తిని వెంకటేశ్వర్లు,గజ్జల వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# దేవలమ్మ నాగారం లో ఘనంగా విమోచన దినోత్సవం



చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని 59 60 61 పోలింగ్ బూత్ కేంద్రాలలో పోలింగ్ బూత్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ విమోచ దినోత్సవాని జరుపుకున్నారు. గ్రామములో నిర్వహించిన విమోచన దినోత్సవ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పందుల వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, నిజాం బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం..స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం నిజాం రజాకార్లతో వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాన్ని కొనియాడారు భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చిన కూడా అప్పటి నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలగకుండా స్వాతంత్ర స్వేచ్ఛ వాయువును ఇక్కడి ప్రజలు పీల్చలేక పోయారు. అప్పటి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17 న విముక్తిని కల్పించారని అన్నారు. మండల ఉపాధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి బూత్ అధ్యక్షుడు పాక రఘు యాదవ్,రెవెల్లి సత్యనారాయణ, బొడ్డుపల్లి మల్లేష్ కోయిగుర రాజేష్ గౌడ్, బూసిరెడ్డి సురేందర్ రెడ్డి, పులిగిళ్ళ లక్ష్మణ్ చారి, గుడెడి మల్లేష్ యాదవ్, బద్దం వినోద్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తోర్పునూరి రాజేష్ గౌడ్ ఇట్టి కార్యక్రమములో పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మొ.వారు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కోసం సంప్రదించండి
## - ఎక్సలెంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ దేవానంద్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ఒకే సంవత్సరంలో పూర్తి చేయు అవకాశం వినియోగించుకోవాలని, ఈ అడ్మిషన్స్ కోసం చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్సలెంట్ హై స్కూల్ కరెస్పాండంట్
కె.దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి పదవ తరగతి, ఇంటర్ చదవలేకపోయామని బాధపడుతున్న వారికీ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశల కోసం ఫైన్ తో అడ్మిషన్స్ 30.09.2024 తారీకు వరకు అవకాశం అవకాశం కల్పించబడిందని తెలిపారు. కావున అడ్మిషన్ తీసుకునేవారు ఎక్స్ లెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ దేవానంద్ ను సంప్రదించాలని 9848947288, 9652608597 కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం





జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 17: సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో లీనమైన దినము కావటంతో తెలంగాణ విమోచన దినోత్సవం గా చరిత్రకి ఎక్కింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని ప్రజా పాలనా దినోత్సవం గా జరుపుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవిన్యూ డివిజనల్ కార్యాలయము నందు ఆర్డీవో జెండా ఎగరవేశారు. విన్నర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలకొండ రవీందర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఇంచార్జ్ ప్రణీత్ పలికే యాదగిరి ఎన్ఎస్ఎఫ్ కార్యక్రమ అధికారి వడ్డేపల్లి రాజ మౌ ళి తదితరులు పాల్గొన్నారు. అలాగే తాసిల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జండా ఎగరవేశారు.

# క్రీడలు స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



జనసముద్రం న్యూస్,పినపాక, సెప్టెంబర్ 17.
పినపాక మండలంలో పినపాక మండల స్థాయి పాఠశాల క్రీడ పోటీలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. క్రీడా పోటీలను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పినపాక మండల ఎంఈఓ వీరస్వామిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ క్రీడ అనేది విద్యార్థుల జీవితాలను మెరుగుపరిచే అద్భుతమైన భావన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సరదాగా ఉంటూ క్రీడల్లో పాల్గొనాలని, ఎందుకంటే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసికంగా తట్టుకుని బాగా చదువుకునే శక్తి లభిస్తుందని అన్నారు. క్రీడలు ఆడటం ద్వారా, విద్యార్థులు మెదడులో సెరోటోనిన్, ఇతర రసాయనాలను విడుదల చేస్తాయని తెలిపారు. ఈ శ్రమ కారణంగా, వారు ప్రతిరోజూ మరింత చైతన్యం పొందుతారన్నారు. ఇది వారు ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్యకరమైన, సానుకూల జీవితాన్ని కలిగి ఉండటానికి సహాయపడుతుందన్నారు. స్థిరమైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండటంలో క్రీడలు కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ప్రజాపాలన దినోత్సవం
## మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రొసీడింగులు అందజేసిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని నేడు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వంలోనే సుపరిపాలన అందిస్తున్నామని మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా 500రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగులను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం సెప్టెంబర్ 17
గంగారం మండల కేంద్రములో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్యర్యంలో విశ్వకర్మ జయంతి నీ ఘనంగా నిర్వహించారు.గంగారం మండల విశ్వబ్రాహ్మన సంఘం అధ్యక్షులు కాసుల కృష్ణమాచార్య విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.
అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు.సకల చరా చర సృష్టికి మూలం విశ్వకర్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంతోన్ ప్రకాష్ రఘు నాగేంద్రచారి సత్యనారాయణ రాజేందర్ సారయ్య జెజ్జరి నర్సయ్య భూమయ్య గుంట నర్సయ్య బూర్క యాదగిరి మాజీ సర్పంచి బచ్చాల వెంకన్న విదుకుడి వెంకన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్,పినపాక , సెప్టెంబర్ 17.
ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పినపాక ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో రామకృష్ణ మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ బయ్యారం, భూపాలపట్నం సీతంపేట గ్రామపంచాయతీ ల వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఆయా గ్రామాల కార్యదర్శి లు ఆవిష్కరించారు. ప్రజా పాలనలో ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవ కమిటీకి 25 కేజీల బియ్యం వితరణ .
## -పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం.



జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 17.
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో అన్నదాన కార్యక్రమానికి మంగళవారం 25 కేజీల బియ్యాన్ని ఆలయ ఉత్సవ కమిటీకి పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలకు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 17:
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి మండలశాఖ నేతృత్వంలో ప్రైవేట్ ఆస్పత్రిలో పేషేంట్స్ కు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశం పటిష్టంగా ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వం ఎంతో అవసరమని నారు.
బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం తో పాటు
ఈ కార్యక్రమంలో మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్ యాదవ్, రామంచ రాంచంద్రరెడ్డి, కొండబత్తిని సతీష్, మామిడి కరుణాకర్ గౌడ్, బండ సుమన్ యాదవ్, ముంజ సాగర్ గౌడ్, ఉత్తునూరు శ్రీకాంత్, కరివేద అఖిల్ రెడ్డి, ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 : తెలంగాణకు ముమ్మాటికీ “విద్రోహ దినమే”
## పి డి ఎస్ యు అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రభంజనం




ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 17
సెప్టెంబర్ 17 విద్రోహ దినమని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం తెలిపారు ఉట్నూరులోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ పోరాట వీరులకు నివాళు లర్పించారు
అనంతరం అమరవీరుల స్తూపం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సెప్టెంబర్ 17 1948 చరిత్ర గురించి వివరించారు
తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణిచివేసిన నెహ్రూ– పటేల్ సైన్యాలు 4000 మంది పోరాట వీరులను పొట్టన పెట్టుకున్నాయని తెలిపారు
నాడు జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగించారు అని తెలిపారు.కానీ నేడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడినట్లు చరిత్రను వక్రీకరిస్తుంది అని ఇది అవాస్తవం, అబద్ధం, అసత్యం, వాస్తవాలను వక్రీకరించి సెప్టెంబర్ 17 విమోచన దినంగా కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహిస్తున్నది. ఇది ముమ్మాటికి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసిన విద్రోహ దినమే. ఎందుకంటే 1948 సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రారంభించిందనడం అవాస్తవం. ఇది దేశ ప్రజలను చీకటిలోకి నెట్టిన రోజు తప్ప ‘విలీనం’, ‘విముక్తి’ జరిగిన రోజు కానేకాదు ఇది విద్రోహ దినం అన్నారు.
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాడుదాం అని తెలిపారు
ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వంశీ, నవీన్, గంగాధర్, మహేష్, జయదీర్, సురేష్, నరేష్, రాము, సుధీర్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన ప్రజా పాలన దినోత్సవం ు మహాత్మా గాంధీ స్వచ్ఛహీ సేవ
## – 2024– హరిత తెలంగాణ– మొక్కలు నాటడం కార్యక్రమాలు





జనసముద్రం రిపోర్టర్, చిన్నకోడూరు మండలం సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 17
ఈరోజు చిన్నకోడూరు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్స్, గ్రామ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్లు ప్రభుత్వం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మెట్టుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం యందు జరిగిన రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమం” ప్రజా పాలన “ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సెక్రటరీ ఉమాదేవి,గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు ప్రజలు, గ్రామ సేవక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా పలు గ్రామాలలో నిజాం పరిపాలన కాలం అంతమైన రోజు అయినందున సర్దార్ పటేల్ గారిని స్మరించుకోవడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం.



జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 17.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం, జానంపేట గ్రామంలో పినపాక మండలానికి చెందిన లబ్ధిదారులకు 5,85,000 చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందర్నీ ఆదుకుంటుందని, సీఎంఆర్ఎఫ్ నిధి పేదల పాలిట పెన్నిధి అని బాధిత కుటుంబాలకు భరోసాను కల్పించడమే కాకుండా వారికి ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించే క్రమంలోనే ప్రతి పేదవాడికి పెద్దన్నల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కొట్టుకపోయిన రోడ్డును పరిశీలించిన ఎంపీడీవో



జనసముద్రం న్యూస్
గాంధారి సెప్టెంబర్ 17
గాంధారి మండలం రామలక్ష్మణ పల్లి గ్రామం నుండి మాత సంగం వెళ్లే దారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద వాగువరదతాడికిరహదారికొట్టుకపోయింది మాతు సంఘం నుండి రామలక్ష్మణ పల్లి వయా కామారెడ్డి వెళ్లే వారికి తీవ్ర అంతరాయం కలిగింది రెండు ఊర్ల మధ్య ఉన్నరోడ్డుకొట్టుకుపోవడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగింది ఈ సమాచారాన్ని రామలక్ష్మణ పల్లి పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి గా మంగళవారం ఎంపీడీవో రాజేశ్వర్ రోడ్డు ను పరిశీలించి ప్రజలు వెళ్ళుటకు ఆటంకం కలుగుతుందని వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలని రామలక్ష్మణ పల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ కి ఆదేశాలు జారీ చేశారు వారి వెంట రామలక్ష్మణ పల్లి పంచాయతీ సెక్రెటరీశ్వేత.రవీందర్.ఫీల్డ్ అసిస్టెంట్ రవి. మాత సంఘం పంచాయతీ సెక్రెటరీ రోజాశ్రీ. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# చదువుకున్న బడిలో సన్మానం చాలా అనుభూతినిచ్చింది



జనసముద్రం సెప్టెంబర్ 17
వీపనగండ్ల కల్వరాల గ్రామం కల్వరాలనరసింహ పర్యాటక శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా సన్మానం చేసిన కల్వరాల గ్రామ ZPHS పాఠశాల ఉపాధ్యాయులు నేను చదువుకున్న పాఠశాలలో నాకు చదువు చెప్పిన నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా కల్వరాల గ్రామ ZPHS పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజ వర్ధన్ చారీ,అల్వార్ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాలలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువులు సన్మానించడం నాకు చాలా సంతోషకరంగా ఉంది అన్ని కల్వరాల నరసింహ అన్నారు. ఇంతటి గౌరవం రావడానికి నాకు అండగా ఉన్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారికి ఎల్లవేళల రుణపడి ఉంటాను అన్ని చెప్పారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా
సెప్టెంబర్.17,భువనగిరి
నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో అనారోగ్యంతో యాకరి నర్సమ్మ మృతి చెందడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు వెంకిర్యాల కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.వారికి ఆర్థిక సాయం వెంకిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గండు వసంత బసవయ్య యాదవ్ మరియు సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆరె నరసింహ,చెరుకు బాల్రాజ్ గౌడ్,బీబీనగర్ మండల గౌడ సంఘం అధ్యక్షులు పొన్న పాండు లు రూ.10000/- పదివేల రూపాయలు సహాయంచేసినారు.యాకరిచిలకయ్య,చింతకింది ముత్యాలు,బసవయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# కంగ్టి లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన లో
## జాతీయ జెండాను ఆవిష్కరణ



కంగ్టి జనసంద్రం న్యూస్ సెప్టెంబర్ 17 :
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండల కేంద్రంతోపాటుఅన్ని గ్రామ పంచాయతీల లో సెప్టెంబర్ 17 ప్రభుత్వం ప్రజాపాలనదినంగాప్రకటించిందిదానికనుగుణంగాఎంపిడిఓకార్యాయం లో,పోలీసుస్టేషన్లో,ఐకేపీకార్యాలయంలో,తహసిల్దార్అఫీస్ లో,ప్రభుత్వ హాస్పిటల్లోతోపాటువివిధప్రభుత్వశాఖలకార్యాలయంలోఅయాశాఖఅధికారులుజాతీయజెండానుఆవిష్కరించారుఈకార్యక్రమంలోఅయశాఖల అధికారులుసిబ్బందినాయకులు పాల్గొన్నారు.

# సాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ట్రీట్మెంట్ మోసాలపై డాక్టర్ దుర్గారాణి పై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన బొంకూరి కైలాసం

జనసముద్రం న్యూస్ :సెప్టెంబర్ 17
( పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ )

దళిత లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం మంగళవారం రోజు సాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ట్రీట్మెంట్ రూపంలో జరిగిన మోసాలపై చాలా ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు దరఖాస్తులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణశ్రీ కి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ కి ఇచ్చారు. ఈ సందర్భంగా బొంకూర్ కైలాసం మాట్లాడుతూ పెద్దపల్లి జాకోటియా పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న సాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ డాక్టర్ దుర్గారాణి హాస్పటల్లో వైద్య నిమిత్తం వచ్చే పేషంట్ల దగ్గర నుండి అధిక ఫీజు వసూలు చేస్తూ ఫీజుల విషయంలో ప్రశ్నించిన వారి పై దాడి చేస్తూ వాళ్లపై కేసులు కూడా పెట్టడం జరిగిందని అదే విధంగా ఈ హాస్పిటల్ కు వచ్చే రోగుల దగ్గర నుండి ట్రీట్మెంట్ పేరుతో ఫీజుల రూపంలో రక్తం పీల్చుకుంటుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేని పేదవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో సాయం చేస్తున్నారు. అట్టి వైద్య ఖర్చులను అక్రమ బిల్లులు పెట్టి బిల్లుల రూపంలో కూడా పేషంట్లను ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని ఇలా ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేయడం వారి వృత్తికి గౌరవం కాదని ఇలాంటి మోసాలు చేసిన వారు ప్రభుత్వం నుండి ప్రజల నుండి తప్పించుకోలేరని గతంలో కూడా ఈ హాస్పిటల్ పై వచ్చిన ఆరోపణలపై హాస్పటల్లో మూసివేయడం జరిగిందని డాక్టర్ దుర్గారానిపై కేసు పెట్టడం కూడా జరిగిందని డాక్టర్ దుర్గారాణి హాస్పిటల్ రూపంలో వైద్య వృత్తిలో ఉండి చేసిన అక్రమాలు అరికట్టాలి? భవిష్యత్తులో జరగకుండా చూడాలి . డాక్టర్ పట్టాను కూడా రద్దు చేయాలి లేదంటే ఈ హాస్పిటల్ ట్రీట్మెంట్ , ఫీజుల మూలంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడతారు.అంతే కాకుండా తనకు డాక్టర్లు అంటే గౌరవం ఉందని ఎందుకంటే

తేదీ : 23/11/2008 లో చావు బ్రతుకుల మధ్య పోరాడిన బొంకూరి కైలాసం 9 నెలలు హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ 6 నెలలు కోమాలో ఉన్నారని డాక్టర్ లేకుంటే తాను బ్రతికే వాడిని కాదని తల్లి జన్మనిస్తే డాక్టర్ మరో జన్మనిస్తాడు దానికి ఉదాహరణ తానేనని బొంకూరి కైలాసం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల నరేష్ ప్రధాన కార్యదర్శి కండే కరుణాకర్ పాల్గొన్నారు.

# మొబైల్ లోన్,బెట్టింగ్ యాప్ వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య.

దామరచర్ల మండలం.
సెప్టెంబర్ 17.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల పరిధిలోని కేతావత్ తండా గ్రామపంచాయతీలో మొబైల్ లోన్ యాప్,బెట్టింగ్ వారి యొక్క వేధింపులు తట్టుకోలేక పవన్ అనే యువకుడు బలవన్మరణం పొందాడు,వీరి మరణం పట్ల గ్రామ ప్రజలు,రైతులు,యువత తీవ్ర మనోవేదనకుగురయ్యారు,మరణించిన యువకుడికి నాలుగు సంవత్సరాల బాబు,ఆరు నెలల పాప ఉండడంతో మనోవేదనకు గురి అయిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ వారి స్వగృహానికి చేరుకొని మరికొందరు ఉద్యోగస్తులు మరియు యువతతో కలుపుకొని వారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు,అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క ఆర్థిక సహాయం యావత్ మండలానికి ఆదర్శంగా ఉందని బాధిత



కుటుంబాన్ని ఉద్యోగస్తులు,యువత అండగా నిలబడడం ఎంతో హర్షణీయమని అన్నారు, భవిష్యత్తులో కూడా పవన్ కుటుంబానికి ఏ సహాయం కావాలన్నా చేయడానికి ముందు ఉంటానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ హామీ ఇచ్చారు,పవన్ కుటుంబానికి మనోధైర్యంకల్పించివారికిఅండగా నిలబడినందుకు యువతకు,ఉద్యోగస్తులకుధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కేతావత్ తండా మాజీ సర్పంచ్ సీతారాంనాయక్,యువత,ఉద్యోగస్తులుపాల్గొన్నారు

# పౌష్టికాహార మా సోత్సవములు

దొనకొండ సెప్టెంబర్ 17 జనసముద్రం: మండలంలోనిగంగదేవిపల్లిగ్రామంలోమంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టికాహార మా సోత్సవములో భాగంగా గర్భిణీలకు తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనతకు గురికాకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, ఉలవలు, బొబ్బర్లు తో ఆహార పదార్థాలను తయారు చేసుకుని తీసుకోవాలని, వాటిలో మంచి పోషిక విలువలు ఉంటాయని అన్నారు. తదుపరి గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టివ్ సూపర్వైజర్ కె ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ పద్మ, ఎన్ రమణమ్మ ఆశయాలు గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

**బేతాలపురం అంగన్వాడి కేంద్రంలో......**

మండల కేంద్రంలోని బేతాలపురం అంగన్వాడి



కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాస ఉత్సవములు ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్ విన్యాసం ఆధ్వర్యంలో గర్భిణీలకు తల్లులకు సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు కూరగాయలు గుడ్లు, పాలు ప్రతిరోజు ఆహారంలో ఉండే విధంగా తీసుకోవాలని తెలిపారు. గర్భిణీలకు బాలింతలకు తగు సూచనలు సలహాలు



అందించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలాబాయి, ఎం ఎల్ హెచ్ పి రూతు, ఆశ వర్కర్ నాగేంద్రమ్మ, అంగన్వాడీ కార్యకర్త ఏ . జయమణి, జే నిర్మల, ఆయా పద్మ భాయ్ గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న రోజే సెప్టెంబర్ 17: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గ
(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 17

ఉట్నూర్ పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జెండా ఎగురవేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణలో 1948 సంవత్సరంలో రాష్ట్రంలో నిజాం పరిపాలన కొనసాగేదని,ఆ పాలన అంతమైన రోజే సెప్టెంబర్ 17 అని రాష్ట్రం ఆరోజు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.దేశానికి



స్వాతంత్రం వచ్చి ఆంగ్లేయుల పాలన దేశమంతటా అంతమైన హైదరాబాద్ కేంద్రంగా నిజాం పరిపాలన కొనసాగిందని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలో దేశ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాయుధ బలగాలను తెలంగాణ రాష్ట్రానికి పంపించి నిజాం సైన్యాన్ని మట్టి కరిపించి హైదరాబాద్ ను భారతదేశ రాజ్యాలలో విలీనం చేశారని పేర్కొన్నారు.ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న తెలంగాణలో ఉత్సవాలను జరుపుకుంటూ



వస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగానిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సుస్థిర పాలన కొనసాగుతుందని తెలిపారు.సబ్బండవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





జనసముద్రం సెప్టెంబర్ 17 బ్యూరో :

17వ తేదీ మంగళవారం భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పతాక ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంలో ఎమ్మెల్యే వెంకట్రావు ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపరిపాలన ప్రజల వద్దకు తీసుకు వెళ్లడం జరుగుతోందని, గత ప్రభుత్వం లాగా ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండి పరిపాలించిన నాయకుల లాగా కాకుండా ప్రజల అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి కి రాష్ట్ర మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, చుక్కా సుధాకర్, మామిడి పుల్లారావు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ, చెగొండి శ్రీనివాస్,కాపుల శ్రీను, ఒగ్గె రమణ, రాయల శ్రీను , యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, కల్లురి భాను, మహిళ నాయకురాలు, జాస్తి గంగాభ వాని తదితరులు పాల్గొన్నారు.

# మురిమడుగు గ్రామంలో ఘనంగా జరుపుకున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ముర్రిమడుగు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలోప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముర్రిమడుగు గ్రామ సెక్రెటరీ ఆత్రం జంగు, గ్రామపంచాయతీ సిబ్బంది తో జెండా ఎగురవేశారు. తధానంతరం జండా వందనం చేసిప్రతిజ్ఞ చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ ఆశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ జాడి రాజేశ్వర్, ఇంధన్ పెల్లి రాజలింగు, రవి, గ్రామ పెద్ద మనుషులు మరియుTA భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# ఎం డి ఓ, ఎం ఆర్ ఓ కార్యాలయలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం





బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 17:-

బోనకల్ మండల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిజాం పాలన నుండి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా విముక్తి పొంది, స్వేచ్ఛ పాలన దిశగా తెలంగాణ ఏర్పడి, భారతదేశంలో అంతర్భాగమైన సెప్టెంబర్ 17రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించిన తహసిల్దార్ కార్యాలయం లో అన్నిశెట్టి పున్నం చందర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, వెంకట కరణ శాస్త్రి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పూలమాలవేసి, తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు మీసేవ కోటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, వైఎస్ఆర్సిపి మౌలాలి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్కూల్ పిల్లలు పాల్గొనారు.

బోనకల్ మండలం లోని ముష్టికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి వర్యులు సీతక్క గారి పర్యటనను విజయవంతం చేయండి గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ రిపోర్టర్
గంగారం సెప్టెంబర్ 17

గంగారం మండలం కేంద్రంలో 18న ఉదయం 9గంటల కు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ .గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి డా.దనసరి అనసూయ సీతక్క గారీ పర్యటనను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ మండల భాద్యులు యూత్ నాయకులు మహిళా నాయకులు సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పత్రిక ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ హాజరై దాదాపు 40కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనునన్న మంత్రి వర్యులు డా.సీతక్క గారీ మరియు మహబూబడ్ పార్లమెంట్ సభ్యులు పోరికా బలరాం నాయక్ గారి



పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram